www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 316 | ఆదివారం, 12 ఏప్రిల్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 316 | SUNDAY, APRIL 12, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## నేడు ఇంటర్ ఫలితాలు

- ఉదయం 11 గంటలకు ఇంటర్ బోర్డు కార్యాలయంలో విడుదల చేయనున్న ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 11:

ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 12న ఉదయం 11:00 గంటలకు ఇంటర్ బోర్డు కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 9.9 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.



## జాబిల్లిని చుట్టి భూమికి చేరిన వ్యోమగాములు

- కాలిఫోర్నియాలోని శాన్‌డియాగో సమీపంలోని సుముద్రంలో ఓరియన్ స్పేస్‌క్రాఫ్ట్ ల్యాండ్
- ఆర్టెమిస్ బృందానికి ట్రంప్ కంగ్రాట్స్

న్యూఢిల్లీ: ఆర్టెమిస్-2లో చంద్రుడిని చుట్టివచ్చిన వ్యోమగాములు ఇవాళ సురక్షితంగా భూమికి చేరుకున్నారు. 9 రోజుల జర్నీ అత్యంత విజయవంతంగా సాగింది. పసిఫిక్ మహా సముద్రంలో ఓరియన్ క్యాప్సూల్ దిగింది. తమ బృందం ఆరోగ్యవంతంగా ఉన్నట్లు కమాండర్ రీడ్ వైజ్‌మా న్ తెలిపారు. ఆర్టెమిస్ సిబ్బంది భూమికి చేరుకున్న నేపథ్యం లో నాసా రియాక్ట్ అయ్యింది. మానవ అంతరిక్ష పరిశోధనలో ఇప్పుడో కొత్త అధ్యాయం మిగతా 2లో..



## అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

- 861 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- రూ.15 వేల కోట్లకుపైగా విలువైన భూమిని కాపాడిన హైడ్రా
- భారీ పోలీస్ బందోబస్తు మధ్య ఆక్రమణలు తొలగింపు
- కబ్జాలకు ఆస్కారం లేకుండా చుట్టూ ఫెన్సింగ్
- ముఖీం గెస్టు హౌస్‌తో పాటు ఫామ్ హౌస్ కూల్చివేత



అమీన్‌పూర్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 11:

నగర చరిత్రలో నిలిచిపోయే భారీ ఆపరేషన్ ను ప్రభుత్వ యంత్రాంగం శనివారం సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో నిర్వహించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా 861ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ, మున్సిపల్, పోలీసు అధికా రులతో కలిసి హైడ్రా కాపాడింది. ఈ భూమి విలువ మార్కెట్లో రూ. 15 వేల కోట్లకు పైగా ఉం టుందని అంచనా. భారీ పోలీసు బందోబస్తు మ ధ్య హైడ్రా, రెవెన్యూ, మున్సిపల్ శాఖలతో పాటు ఇతర విభాగాలు ఈ ఆపరేషన్‌ను నిర్వహించా యి. ఇప్పటికే ఇల్లు కట్టుకుని ఉన్న వారిని మిన హాయించి ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని హై డ్రా కాపాడింది. ఇల్లు కట్టుకున్న పేదలు, సామా న్యులు ఆందోళన చెందాల్సిన పని లేదని ఎప్ప టికప్పుడు మైకులో అధికారులు మైకు ద్వారా ప్రకటించాయి. దీంతో పేదలంతా ఊపిరి పీల్చు కున్నారు. హైడ్రా ఫెన్సింగ్ కార్యక్రమానికి సహ కరించారు. ఇదే సమయంలో అక్కడ పాత లే ఔట్ల లోని ప్లాట్ల యజమానులు సంబరాలు చేసుకు న్నారు. టపాసులు పేల్చి ఆనందాన్ని పంచుకు న్నారు. మా లే ఔట్లను కాపాడుకోడా నికి మేమం తా కోర్టుకు వెళ్లి న్యాయం కోసం ఎదురు చూస్తు న్నాం. ప్రభుత్వ భూమి అని రెవెన్యూ అధికారు లు.. కాదు లే ఔట్లు వేశాం ఆ భూమి మాది అని అక్కడి ప్లాట్ల యజమానులు కోర్టులో పోరాడుతు న్నారు. మధ్యలో ఎం. ఎ. ముఖీం అనేటోడు వచ్చి అన్యాయంగా ఆ భూములను తెగనమ్ము కోడానికి ఇన్నాళ్లకు ప్రభుత్వ యంత్రాంగం అడ్డుకట్ట వేసిందని హర్షం వ్యక్తం చేశారు.

### ముఖీం గెస్టు హౌస్‌తో పాటు.. ఫామ్ హౌస్ నేలమట్టం

ఐలాపూర్‌లోని సర్ఫేఖాస్ భూములపై నాలు గు దశాబ్దాలుగా వివాదం నెలకొంది. ఇక్కడ 1 నుంచి 220 సర్వే నంబర్ల వరకు 1263 ఎకరా ల ప్రభుత్వ భూమి ఉంది. రికార్డుల్లో ఇది నిజాం పాలకులకు చెందినదిగా ఉంది. విలీన ప్రక్రియ ప్రకారం ప్రభుత్వ భూమిగా రికార్డులకు ఎక్కింది. 2003లో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం అప్పటి జాయింట్ కలెక్టర్ ఈ 1263 ఎకరాలను ప్రభుత్వ భూమిగా ప్రక టించారు. అయినా, ఈ భూములపై హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. వీటిని ప్రభుత్వ భూములుగా పేర్కొంటూ హైడ్రా పలు నిర్మాణాలకు రెవెన్యూ ద్వారా ఇటీవల నోటీసులు కూడా జారీ చేసింది. భారీ ఎక్స్‌కవేటర్లు, బుల్డోజర్లు, పెద్ద ఎత్తున పోలీసులను మోహ రించి శనివారం ఉదయం కూల్చివేతలను ప్రా రంభించింది. ''ఐలాపూర్ సర్వే నంబరు 1 నుంచి 220 వరకూ ఉన్న ప్రభుత్వ భూమిలో ఎ లాంటి కట్టడాలు చేయరాదని 1998లో హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. దాని ని ఏమాత్రం లెక్కచేయకుండా 2006లో ఎంఏ ముఖీం గెస్ట్ హౌజ్ కట్టాడు. దానితోపాటు 40 ఎకరాల పరిధి లో ఫాంహౌజ్ నిర్మించాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి హద్దులు పెట్టాడు. అటువైపు కన్నెత్తి చూడడానికి కూడా అవకాశం లేకుండా కాపలా పెట్టాడు. అక్కడితో ఆగకుండా ఆ భూములను తెగనమ్మ డం ప్రారంభించాడు. దాంతో, అక్కడ లే అవు ట్లు ఉన్నవారు మళ్లీ కోర్టును ఆశ్రయించారు. ఆ భూముల స్వరూపాన్ని మార్చరాదని ఇరు పక్షాలకూ 2013లో మిగతా 2లో..



### హైడ్రా కూల్చివేతలకు బ్రేక్..

- సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లో కూల్చివేతలపై హైకోర్టు స్టే ఆర్డర్

2 లో..



### చిక్కుల్లో సింగర్ మంగ్లీ

- ప్రాణహాని ఉందంటూ ఓ న్యాయవాది పంజాగుట్ట పిఎస్‌లో కేసు నమోదు
- ఆమె సోదరుడు శివ, దర్శకుడు వేణు ఊడ్గులపపైనా కేసు
- పెట్టుబడుల పేరుతో ప్రజలను మోసం చేశారని ఆరోపణ

2 లో..



### 20న మోతేలో కేసీఆర్ భారీ బహిరంగ సభ

- ఏర్పాట్లు పరిశీలించిన జీవన్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్

2 లో..

## శాంతి చర్చలు షురూ..

- పాకిస్థాన్‌లో చారిత్రక శాంతి చర్చలు
- పాల్గొన్న అమెరికా, ఇరాన్ ప్రతినిధులు
- 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత ప్రత్యక్ష చర్చలు ఇదే తొలిసారి
- చర్చల్లో హర్మూజ్‌పై ప్రతిష్ఠంభన
- లెబనాన్‌లో సీజ్‌ఫైర్‌కు ఇరాన్ పట్టు
- హర్మూజ్ క్లియర్ చేస్తున్నాం: ట్రంప్!
- జలసంధిని దాటిన 2 యుద్ధ నౌకలు

ఇస్లామాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 11:

ప్రపంచ ఇంధన మార్కెట్లను స్తంభింపచేసి వాణిజ్యానికి అంతరాయం కలిగించిన పశ్చిమాసియా యుద్ధాన్ని ముగించేందుకు శాంతి ఒప్పందం కుదుర్చుకునేందుకు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వంలోని అమెరికా ప్రతినిధి బృందం శనివారం ఇస్లామాబాద్‌లో ఇరాన్ ప్రతినిధులతో చారిత్రాత్మక ముఖాముఖీ చర్చలు జరిపింది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత ఇరు పక్షాల మధ్య జరుగుతున్న మొట్టమొదటి ప్రత్యక్ష ఉన్నత స్థాయి చర్చలకు పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహిస్తుండగా ఒక కీలక పురోగతి సాధిస్తారనే అంచనాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ చర్చలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి మిగతా 2లో..





2 లో..

### హిందువులంతా మరింత ఐక్యం కావాలి

- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్..

### రెండేండ్లలోపు పిల్లలకు దగ్గు సిరప్ నిషేధం?

- పిల్లల దగ్గుముందు సిరప్‌లు, జలుబు మందుల వాడకంపై నిబంధనలు కఠినతరం: కేంద్రం
- చర్యలు చేపట్టిన కేంద్ర ఆరోగ్య శాఖ



2 లో..

### లెజెండరీ సింగర్ ఆశా భోంస్లేకి తీవ్ర అస్వస్థత

- గుండెపోటు, ఊపిరితిత్తుల సమస్యలతో ఇబ్బందులు
- ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రికి తరలింపు

ముంబాయ్: భారతీయ సంగీత శిఖరం, పద్మ విభూషణ్, గాన కోకిల ఆశా భోంస్లే (92) తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శనివారం రాత్రి ఆమెకు గుండెపోటు, ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తడంతో ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వర్గాలు మిగతా 2లో..





### హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటుపై పీకో టెక్నాలజీ ఆసక్తి

- పలు కీలక అంశాలపై చర్చ
- 5–20 ఏళ్ల అవసరాలకు సరిపడే మౌలిక సదుపాయాల కోసం ప్రణాళికలు
- మంత్రి శ్రీధర్ బాబు

2 లో..

# హైడ్రా భారీ ఆపరేషన్

(మొదటి పేజీ తరువాయి)





హైకోర్టు స్పష్టమైన తీర్పు చెప్పింది. హైకోర్టు ఉత్తర్వులను కూడా పట్టించుకోకుండా 2.20 ఎకరాల్లో ముఖీం సోదరుడు ఎంఏ అజీం ఆరంతస్తుల అపార్టుమెంటును నిర్మించాడు. ఆ అపార్టుమెంటును హైడ్రా కూల్చివేసింది. స్విమ్మింగ్ పూల్ సహా విలాసవంతంగా నిర్మించుకున్న గెస్టుహౌజ్‌తోపాటు అక్కడ నిర్మించిన ఇంటిని; ఇంటి చుట్టూ 40 ఎకరాల మేర గడీలు పెట్టి నిర్మించుకున్న ఫాంహౌజ్‌ను; గుర్రాల కోసం నిర్మించిన శాలలను తొలగించింది'' అని హైడ్రా తన ట్విటర్ హ్యాండిల్‌లో పెట్టిన ప్రకటనలో పేర్కొంది. ఇక్కడ ఎంఏ ముఖీం న్యాయవాది బీఆర్ఎస్ నాయకు డు కాగా.. స్వయానా ఆయన తమ్ముడు ఎంఏ ఫహీం కాంగ్రెస్ నాయకుడు. ప్రస్తుతం రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ కూడా. ముఖీం సోదరులు ఇక్కడ పాతికేళ్ల కిందటే ఫాంహౌజ్ కట్టుకున్నారు. దాని చుట్టుపక్కల దాదాపు 40 ఎకరాల్లో వ్యవసాయం చేసుకుంటున్నారు.

భూముల అమ్మకాలకు చెక్

కోర్టు తీర్పులు పెండింగ్‌లో ఉండగా ఆ భూమితో ఎటువంటి సంబంధంలేని ముఖీం, అతని అనుచరులు ఇష్టానుసారం అమ్మకాలు చేస్తుండడాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించిందని హైడ్రా ఆ ప్రకటనలో పేర్కొంది. కోర్టు ఉత్తర్వులను ఏమాత్రం లెక్కచేయకుం డా, ప్లాట్లుగా అమ్మేస్తున్న వారికి ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి చెక్ పెట్టిందని తెలిపింది. ''చట్టాలంటే భయం లేకుండా, అధికారులను లెక్క చేయకుండా ఇష్టారాజ్యంగా కబ్జాలు చేసి అక్కడ లావాదేవీలు నిర్వహిస్తున్న ముఖీం కార్యకలాపాలకు ఫుల్‌స్టాప్ పెట్టింది. ప్రజాప్రతినిధులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వందల కోట్ల రూపాయలు కొల్లగొట్టిన ముఖీంకు చెక్ పెట్టింది'' అని ఆ ప్రకటనలో హైడ్రా పేర్కొంది. స్వాధీనం చేసుకున్న 861 ఎకరాలకు ఫెన్సింగ్ వేయనున్నట్లు తెలిపింది. ఇక, ఐలాపూర్, ఐలాపూర్ తండా గ్రామాల్లో పెద్ద ఎత్తున భూముల్లో పక్కా భవనాలను నిర్మించుకున్నారు. కూల్చివేతల నేపథ్యంలో అమీన్‌పూ ర్, ఐలాపూర్, కిష్టారెడ్డిపేట గ్రామాల్లో తీవ్ర ఆందోళన లు నెలకొన్నాయి. అయితే, ఇప్పటికే ఇళ్లు కట్టుకుని ఉన్న వారిని మినహాయించి, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ఇల్లు కట్టుకున్న పేదలు ఆందోళన చెందాల్సిన పనిలేదని ఎప్పటికప్పుడు మైకు లో అధికారులు ప్రకటించారు. దాంతో, పేదలంతా ఊపిరి పీల్చుకున్నారు. హైడ్రాకు సహకరించారు. మరోవైపు, బీరంగూడ, కిష్టారెడ్డిపేట రహదారిపై అసైన్డ్ భూములను లీజులకు ఇచ్చి అద్దెలు వసూలు చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపారు. లీజు స్థలాల్లో వేసిన షెడ్లను, దుకాణాలను ఖాళీ చేయించారు. పలు నిర్మాణాలను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఉన్నపళంగా ఖాళీ చేయాలంటే తమకు ఆత్మహత్యలే శరణ్యమని వేడుకున్నారు. సామగ్రి తీసుకునే సమయం ఇ వ్వాలని ప్రాథేయపడ్డారు. దాంతో, గంట, రెండు గంట ల్లో ఖాళీ చేసి వెళ్లిపోవాలని అధికారులు స్పష్టం చేశారు. అలాగే, కిష్టారెడ్డిపేట గ్రామ సర్వే నంబర్ వేసి ఐలాపూర్ గ్రామ భూముల్లో ముఖీం సోదరుడు అజీం ఆరంతస్తుల భవనం నిర్మించి కొందరికి విక్రయించారని అధికారులు ఆరోపిస్తున్నారు. సదరు భవనాన్ని హైడ్రా కూల్చివేసేందుకు వెళ్లగా బాధితులు అడ్డుకుని హైడ్రా అధికారులతో వాగ్వాదానికి దిగారు. సామగ్రి ఖాళీ చేసి తీసుకుని వెళ్లేందుకు రెండు గంటల సమ యం ఇవ్వడంతో కొందరు బయటకు తెచ్చి కుప్పగా పోసుకున్నారు. మధ్యాహ్నం తరువాత కూల్చివేతలపై హైకోర్టు విధించిన స్టే కాపీ అందడంతో కూల్చివేతలకు హైడ్రా తాత్కలికంగా బ్రేక్ వేసింది.

సీఎం రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఆక్రమణలు తొలగించేందుకు హైడ్రా తీసుకున్న భారీ ఆపరేషన్‌ను రాజగోపాల్‌నగర్ ప్లాట్ల యజమానులు అభినందించారు. టపాకాయలు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. 'హైడ్రా జిందాబాద్' అంటూ నినాదాలు చేశారు. ప్లాట్ల కోసం న్యాయస్థానాల్లో పోరాడుతున్నామని, న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందని చెప్పారు. కోర్టులో విచారణలో



ఉండగానే తమ స్థ లాలను ముఖీం కబ్జాలుచేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడని ఆరోపించారు. కాగా, హైడ్రా చేపట్టిన కూల్చివేతలను స్వాగతిస్తున్నామని రాజగోపాల్‌నగర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కా ర్యదర్శులు లక్ష్మీనారాయణ, సందీప్ కుమార్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో అసోసియేషన్ సభ్యులతో కలిసి వారు మాట్లాడారు. ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేసిన ప్లాట్లపై హక్కుల కోసం 42 ఏళ్ల నుంచి తాము న్యాయ పోరాటం చేస్తున్నామని, ఐదుసార్లు యథాతథ స్థితిని కొనసాగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. న్యాయస్థానం ఆదేశాలను బేఖాతరు చేస్తూ సద రు స్థలాలను విక్రయించారని, వందలాది అక్రమ నిర్మాణాలు వెలిశాయని తెలిపారు. అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దని తీర్పులు ఉన్నా పట్టించుకోలేదని తప్పుబట్టారు. పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చామని, యథాతథ స్థితిని కొనసాగించాలని 2013లో హైకోర్టు తీర్పు ఇచ్చిందని, ఇన్ని సంవత్సరాలకు న్యాయస్థానం ఇచ్చిన స్టేటస్ కో ఆర్డర్‌ను అమలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వానికి, హైడ్రా కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పా రు. ప్రస్తుతం న్యాయస్థానంలో తుది తీర్పు పెండింగ్‌లో ఉందని, తమకు అనుకూలంగా తీర్పు వస్తుందో లేదో కానీ కూల్చివేతలను స్వాగతిస్తున్నామని చెప్పారు. తమకు న్యాయం జరుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

కూల్చివేతలకు వారం రోజుల ప్రణాళిక

ఐలాపూర్‌లో భారీ ఆపరేషన్‌కు హైడ్రా వారం రోజుల కిందటే ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. హైడ్రా సిబ్బంది ప్రతిరోజూ ఆక్రమణలకు గురైన స్థలాల వద్దకు చేరుకుని క్షేత్ర స్థాయిలో పరిశీలనలు జరిపారు. ఏయే నిర్మాణాలను తొలగించాలన్న దానిపై స్పష్టతకు వచ్చారు. నిజానికి, ఐలాపూర్‌లోని రాజగోపాల్‌నగర్ లే అవుట్ ప్లాట్ల యజమానులు తమకు న్యాయం చేయాలంటూ గతంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను ఆశ్రయించారు. వాళ్లు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై విచారణ జరిపారు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన ముఖీం.. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో వాగ్వాదానికి దిగారు. రాజగోపాల్‌నగర్ ప్లాట్ల యజమానులు సైతం ముఖీంకు వ్యతిరేకంగా హైడ్రాకు పలు మార్లు ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 171, 172, 173, 175, 212, 213లోని భూముల్లో ఆయన నిర్మించుకున్న గెస్ట్‌హౌజ్, వ్యవసాయ భూమి సైతం కోర్టు వివాదంలో ఉందని, అది కూడా ప్రభుత్వ స్థలమే అని హైడ్రా నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. రాజగోపాల్‌నగర్ చెందిన ప్లాట్లను పెద్ద ఎత్తున కబ్జాలు చేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని హైడ్రా విచారణలో వెల్లడైంది. గత ప్రభు త్వ హయాంలో పెద్ద ఎత్తున ఈ ఆక్రమణలు వెలిశాయని గుర్తించింది. కేవలం నోటరీ మీదనే దాదాపు వంద ఎకరాల వరకూ అమ్మేశారని హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. తక్కువ ధరకు స్థలాలు వస్తున్నందున చాలామంది వీటిని కొనుగోలు చేశారు. అతి తక్కువ మంది అక్కడ ఇళ్లు కట్టుకున్నారు. దాంతో, ఈ 861 ఎకరాల భూమిలో ఎవరూ ప్లాట్లు కొనవద్దని, ఇప్పటికే ఇక్కడ జరిగిన లావాదేవీలు చెల్లుబాటు కావని హైడ్రా హెచ్చరిక జారీ చేసింది. ఆయా భూముల్లో ఫెన్సింగ్ వేయనున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వ భూమిని తప్పుడు పత్రాలతో విక్రయించిన భూ మాఫియాపై, వారికి సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నిర్ణయించింది.

## శాంతి చర్చలు షురూ..

(మొదటి పేజీ తరువాయి)

నెలకొంది. ఇస్లామాబాద్‌లో జరగనున్న త్రైపాక్షిక చర్చలకు ముందు వాన్స్ నేతృత్వంలోని అమెరికా బృందం, పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ నేతృత్వంలోని ఇరాన్ ప్రతినిధి బృందం పాకిస్థాన్ ప్రధానమంత్రి షహబాజ్ షరీఫ్‌తో వేర్వేరుగా సమావేశమయ్యాయి. పాక్ ప్రధాని షరీఫ్ ఇరు దేశాల ప్రతినిధి బృందాలతో విడివిడిగా సమావేశాలు నిర్వహించిన అనంతరం ఇరాన్, అమెరికాల మధ్య ప్రత్యక్ష చర్చల అధికారిక దశ ప్రారంభమైందని ఒక సీనియర్ పాకిస్థానీ అధికారి పీటీఐకి తెలిపారు. హార్ముజ్ జలసంధిపై చర్చల్లో ప్రతిష్ఠంభన నెలకొన్నట్టు తెలిసింది. చర్చలు వాడీవేడిగా సాగుతున్నాయని, రెండు వైపులా మూడ్ స్వింగ్స్ చూస్తున్నామని పాక్ అధికారి ఒకరు తెలిపారు. అయితే చర్చల పురోగతిపై రెండువైపులా భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. చర్చలకు ముందు ఇరాన్ అధికారి ఒకరు మాట్లాడుతూ.. ఖతార్‌తోపాటు, ఇతర విదేశీ బ్యాంకుల్లో స్తంభింపజేసిన తమ నిధులను విడుదల చేసేందుకు అమెరికా అంగీకరించిందని తెలిపారు. అయితే శ్వేతసౌధం ఈ వార్తలను ఖండించింది. నిధుల విడుదలతోపాటు హార్ముజ్‌పై నియంత్రణ, యుద్ధ నష్టపరిహారం, లెబనాన్ సహా ఈ ప్రాంతమంతటా కాల్పుల విరమణకు ఇరాన్ పట్టుబడుతున్నది. మరోవైపు హార్ముజ్‌లో స్వేచ్ఛాయుత నౌకా రవాణాతోపాటు ఇరాన్ యురేనియం శుద్ధిని పూర్తిగా నిలిపివేయాలని ట్రంప్ డిమాండ్‌చేస్తున్నారు. మరోవైపు లెబనాన్‌పై ఇజ్రాయెల్ తమ దాడులను కొనసాగిస్తున్నది. కాల్పుల విరమణ ఒప్పందంలో లెబనాన్ భాగం కాదన్నది ఇజ్రాయెల్ వాదన. ఇరాన్ ముందస్తు షరతుల కారణంగా శాంతి చర్చలు 5 గంటలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. అవి ఎలా సాగుతాయో తనకు తెలియదని, చాలా తక్కువ సమయంలోనే ఇరాన్ చిత్తశుద్ధిని అంచనావేస్తామని పేర్కొన్నారు. చర్చలు విఫల మైతే ఇరాన్‌పై భీకర దాడులు చేస్తామని హెచ్చరించారు. శాంతి చర్చలు కొనసాగుతున్నవేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. అమెరికాకు చెందిన రెండు యుద్ధ నౌకలు హార్ముజ్ జలసంధిని దాటినట్టు తెలుస్తున్నది. ఇరాన్‌తో యుద్ధం మొదలైన తర్వాత అమెరికా యుద్ధ నౌకలు హార్ముజ్‌ను దాటడం ఇదే మొదటిసారి. అయితే ఈ వార్తలను ఇరాన్ ఖండించింది.

## చంద్రుడిని చుట్టి భూమికి చేరిన వ్యోమగాములు

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభమైనట్లు పేర్కొన్నది. ఆర్టెమిస్‌లో ప్రయాణించిన నలుగురు వ్యోమగాములు చాలా ఆరోగ్యవంతంగా ఉన్నట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు. పసిఫిక్ సముద్రంలో దిగిన తర్వాత.. ఆ వ్యోమగాముల్ని అమెరికా నౌకలోకి తీసుకెళ్లారు. భూవాతావరణంలోకి ప్రవేశిస్తున్న సమయంలో ఆర్టెమిస్ సుమారు ఆరు నిమిషాల పాటు బ్లాకౌట్ ఎదుర్కొన్నది. ఏప్రిల్ ఒకటో తేదీన ఆర్టెమిస్ నింగికి ఎగిరింది. వ్యోమగాములు సుమారు 406,771 కిలోమీటర్ల దూరం ప్రయాణించి వచ్చారు. ఆర్టెమిస్ వ్యోమగాములకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కంగ్రాట్స్ తెలిపారు. ట్రుత్ సోషల్‌లో ఆయన స్పందించారు. త్వరలోనే ఆ బృందాన్ని వైట్‌హౌజ్‌లో కలుసుకోనున్నట్లు చెప్పారు. ట్రిప్ మొత్తం అద్భుతమని, ల్యాండింగ్ పర్ఫెక్ట్‌గా సాగిందని, అమెరికా దేశాధ్యక్షుడిగా నేను ఇంత కన్నా గర్వపడేది ఏమీ లేదని, మళ్లీ ఇలాంటి ట్రిప్ చేద్దామని, ఇక తర్వాత అడుగు మార్స్‌పైనే అని ట్రుత్ సోషల్‌లో ట్రంప్ పేర్కొన్నారు. ఆర్టెమిస్‌లో ప్రయాణించిన వ్యోమగాముల్లో రీడ్ వైజ్‌మాన్, విక్టర్ గ్లోవర్, క్రిస్టినా కోచ్, జెర్మీ హన్సెన్ ఉన్నారు. ఓరియన్ క్యాప్సూల్ భూ వాతావరణంలోకి సుమారు గంటకు 25000 మీటర్ల వేగంతో ప్రవేశించింది.ఆ తర్వాత దాని వేగం క్రమంగా 20 మీటర్లకు చేరుకున్నది. పారాచూట్ సహాయంతో ఆ క్యాప్సూల్.. కాలిఫోర్నియా తీరంలో దిగింది. నాసా అసోసియేట్ అడ్మినిస్ట్రేటర్ అమిత్ క్షత్రియా మాట్లాడుతూ ఆర్టెమిస్ మిషన్ అనుకున్నదానికన్నాఎక్కువే పర్ఫార్మ్ చేసిందన్నారు. ప్రపంచానికి ఇదో గిఫ్ట్ అన్నారు. భవిష్యత్తులో చేపట్టబోయే మిషన్స్‌కు మూన్ బేస్ కావొచ్చు అన్నారు. మళ్లీ ఇలాంటి మిషన్స్ చేపట్టేందుకు నాసాకు కాన్ఫిడెన్స్ వచ్చిందని క్షత్రియా పేర్కొన్నారు. వ్యోమగాములతో అంతరిక్ష ప్రయాణం చేపట్టడమే పెద్ద లక్ష్యమని, ఆర్టెమిస్2 మిషన్ ఆ లక్ష్యాన్ని నిజం చేసిందన్నారు.




## హైడ్రా కూల్చివేతలకు బ్రేక్..

సంగారెడ్డి, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 11:

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లో హైడ్రా అధికారులు ఈరోజు (శనివారం) ఉదయం నుంచి భారీ ఎత్తున కూల్చివేతలు చేపట్టారు. అయితే, ఈ ప్రక్రియలో తెలంగాణ హైకోర్టు జోక్యం చేసుకోవడం, ప్రభుత్వ భూమిని కాపాడటంలో హైడ్రా వ్యూహంపై కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఐలాపూర్‌లో హైడ్రా చేపట్టిన కూల్చివేతల విషయం హైకోర్టుకు చేరింది. దీంతో ఉద్రిక్త పరిస్థితుల నడుమ హైకోర్టు జోక్యంతో హైడ్రా అధికారులు కూల్చివేతలు నిలిపివేశారు.

కూల్చివేతలకు హైకోర్టు బ్రేక్..

ఐలాపూర్‌లో శనివారం ఉదయం నుంచి కొనసాగుతున్న హైడ్రా కూల్చివేతలకు హైకోర్టు తాత్కాలికంగా బ్రేక్ వేసింది. బాధితులు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన కోర్టు, కూల్చివేతలపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఐలాపూర్‌లోని క్రిస్టల్ డెవలపర్స్ అపార్ట్‌మెంట్ ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించారనే ఆరోపణలతో హైడ్రా అధికారులు కూల్చివేతలు ప్రారంభించారు. అంతకుముందే అపార్ట్‌మెంట్‌ను ఖాళీ చేయించారు. తమ కష్టార్జితంతో కొనుక్కున్న ఇళ్లను కూల్చవద్దంటూ స్థానికులు, కొనుగోలుదారులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అధికారులను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో పోలీసులు రంగప్రవేశం చేసి నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. కూల్చివేతలు జరుగుతున్న సమయంలోనే బాధితులు అత్యవసరంగా హైకోర్టును ఆశ్రయించారు. తమ వద్ద అన్ని అనుమతులు ఉన్నాయని, నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న హైకోర్టు, కూల్చివేతలను వెంటనే నిలిపివేయాలని హైడ్రాను ఆదేశించింది. కోర్టు ఆదేశాల కాపీ అందడంతో అధికారులు తమ యంత్రాలను నిలిపివేసి వెనుదిరిగారు. కోర్టు స్టే ఇవ్వడంతో ప్రస్తుతానికి కూల్చివేతలు ఆగిపోయాయి. కోర్టు నిర్ణయంతో బాధితులు తాత్కాలికంగా ఊపిరి పీల్చుకున్నారు. తమ ఆవేదనను కోర్టు అర్థం చేసుకుందని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## 20న మోతేలో కేసీఆర్ భారీ బహిరంగ సభ

జగిత్యాల, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 11:

జగిత్యాల జిల్లా మోతెలో ఈ నెల 20వ తేదీన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా సభాస్థలిని పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, తుల ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. ఈ నెల 20న మోతెలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉండబోతుందని తెలిపారు. లక్షకు పైగా జనాభాకు అనుగుణంగా సభాస్థలిని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ప్రజాభీష్టం మేరకే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రెండున్నరేళ్లలో తెలంగాణ అస్తవ్యస్తమైందని విమర్శించారు. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. జీవన్ రెడ్డి ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదని కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గుర్తించిన ఆయన బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. స్థానిక ప్రజలు, కార్యకర్తల అభిప్రాయంతోనే బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి వచ్చారని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి మార్గదర్శనం, సూచనలతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

## లెజెండరీ సింగర్ ఆశా భోంస్లేకి తీవ్ర అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)



ధృవీకరించిన సమాచారం ప్రకారం, ప్రస్తుతం ఆమె వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఆమె వయసు రీత్యా పరిస్థితి కాస్త ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, డాక్టర్ల బృందం అత్యుత్తమ చికిత్స అందిస్తోందని తెలుస్తోంది. ఈ వార్త తెలిసిన వెంటనే దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది అభిమానులు, సినీ ప్రముఖులు ఆమె త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు. ఆశా భోంస్లే ఆరోగ్యానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ''మా అమ్మమ్మ ఆశా భోంస్లే గారు విపరీతమైన నీరసం, ఛాతి ఇన్ఫెక్షన్‌తో బాధపడుతుండటం వల్ల ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం చికిత్స జరుగుతోంది. అంతా సవ్యంగా జరుగుతుందని ఆశిస్తున్నాము, త్వరలోనే ఆమె హెల్త్‌కు సంబంధించిన వివరాలను తెలియజేస్తాము'' అని.. ఆశా భోంస్లే గారి మనవరాలు జనాయ్ భోంస్లే తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తెలియజేశారు.

## హిందువులంతా మరింత ఐక్యం కావాలి

నిజామాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 11:

హిందువులను సంఘటితం చేసేందుకే స్వయం సేవక్ సంఘ్‌ను కేశవ్ బలీరాం హెడ్గేవార్ స్థాపించారని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. హిందువులంతా మరింత ఐక్యం కావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. కందకుర్తి దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. రెంజల్ మండలం కందకుర్తిలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పర్యటించారు. ఈ సందర్భంగా కేశవ్ స్ఫూర్తి మందిరం ప్రారంభోత్సవంలో భగవత్ పాల్గొన్నారు. మందిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. స్ఫూర్తి కేంద్రాన్ని ప్రతి ఒక్క హిందువు సందర్శించాలని భగవత్ విజ్ఞప్తి చేశారు. చరిత్రను భవిష్యత్తు తరాలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. బ్రిటిష్ పాలకులను భారత్ నుంచి తరిమికొట్టాలని హెగ్డేవార్ తపన పడ్డారని, ఆ కల నెరవేరిందని మోహన్ భగవత్ తెలిపారు.

## హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటుపై పీకో టెక్నాలజీ ఆసక్తి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 11:

న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న పీకో టెక్నాలజీ ఇండియా హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో పీకో టెక్నాలజీ విస్తరణకు ప్రణాళికలు రచిస్తున్నామని పేర్కొన్నారు. శనివారం తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబుతో పీకో టెక్నాలజీ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 5 నుంచి 20 సంవత్సరాల అవసరాలకు సరిపడే మౌలిక సదుపాయాల కోసం ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ జీసీసీల గమ్యస్థానమని పేర్కొన్నారు. గ్లోబల్ ఫైనాన్స్ కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని తెలిపారు. బెంగళూరు, ముంబైతో పోలిస్తే తక్కువ ట్రాఫిక్, కాలుష్యం హైదరాబాద్‌కు అడ్వాంటేజ్ అని తెలిపారు. ఆఫీస్ ఆక్యుపెన్సీ హైదరాబాద్‌లో 73శాతం, ముంబైలో కేవలం 52శాతం మాత్రమేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## రెండేండ్లలోపు పిల్లలకు దగ్గు సిరప్ నిషేధం?

న్యూఢిల్లీ: పిల్లల దగ్గుమందు సిరప్‌లు, జలుబు మందులు వాడకంపై నిబంధనలు కఠినతరం చేయాలని కేంద్రం భావిస్తున్నది. దగ్గు మందు సిరప్, జలుబు మందులను రెండేండ్లలోపు పిల్లలకు వైద్యులు సూచించకుండా, ఐదేండ్లలోపు పిల్లలు వాడకుండా కేంద్ర ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టింది. కల్తీ దగ్గు మందు సిరప్‌లు వాడటం వల్ల భారత్ సహా పలు దేశాల్లో చిన్న పిల్లల మరణాలు నమోదు కావటం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన రేకెత్తించింది. దీనిపై ఇండియన్ ఫార్మాకోపియా కమిషన్ (ఐపీసీ) డ్రాఫ్ట్ నిబంధనలను రూపొందించింది. వీటి ప్రకారం వైద్యులు, ఫార్మాసిస్టులు సురక్షితమైన ప్రిస్క్రిప్షన్ పద్ధతులు అనుసరించాలి.

## చిక్కుల్లో సింగర్ మంగ్లీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 11:



తెలుగు రాష్ట్రాల్లో తన పాటలతో గుర్తింపు తెచ్చుకున్న సింగర్ మంగ్లీ ఇప్పుడు చిక్కుల్లో పడ్డారు. పెట్టుబడుల పేరుతో సామాన్యులను మోసం చేయడమే కాకుండా, బాధితుల తరపున పోరాడుతున్న న్యాయవాదిని బెదిరించారనే ఆరోపణలపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితులు, పోలీసుల సమాచారం ప్రకారం.. మంగ్లీ, ఆమె సోదరుడు శివ, మరికొంత మంది కలిసి సుమారు 100 మంది నుంచి భారీగా నిధులు వసూలు చేసినట్టు తెలుస్తోంది. వ్యాపారంలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు ఇస్తామని నమ్మించి ఈ డబ్బు తీసుకున్నట్లు సమాచారం. అయితే, కాలం గడుస్తున్నా లాభాలు ఇవ్వకపోగా, అసలు డబ్బు తిరిగి ఇవ్వకపోవడంతో బాధితులు ఆందోళన చెందారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధితులు న్యాయవాది సుబ్బారావును ఆశ్రయించారు. బాధితుల తరపున ఆయన ఈ వ్యవహారంపై స్పందించడంతో అసలు గొడవ మొదలైంది. బాధితులకు చెల్లించాల్సిన డబ్బుల విషయంలో న్యాయవాది నిలదీయగా, మంగ్లీ, ఆమె బృందం నుంచి బెదిరింపులు ఎదురైనట్లు తెలుస్తోంది. సింగర్ మంగ్లీ, ఆమె సోదరుడు శివ, దర్శకుడు వేణు ఉడుగుల తనకు ఫోన్ చేసి తీవ్రంగా బెదిరించారని న్యాయవాది సుబ్బారావు ఫిర్యాదులో పేర్కొన్నారు. తనను రోడ్డు ప్రమాదం (యాక్సిడెంట్) చేయించి చంపేస్తామని వారు హెచ్చరించారని ఆయన భయాందోళన వ్యక్తం చేశారు. ఈ బెదిరింపుల వ్యవహారంలో దర్శకుడు వేణు ఉడుగుల పాత్ర కూడా ఉందని న్యాయవాది పోలీసులకు తెలిపారు. న్యాయవాది సుబ్బారావు ఫిర్యాదును స్వీకరించిన పంజాగుట్ట పోలీసులు, ప్రాథమిక విచారణ అనంతరం మంగ్లీ, శివ, వేణు ఉడుగుల, ఇతరులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. తనకు నుంచి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని న్యాయవాది కోరడంతో పోలీసులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు.వరుస హిట్ పాటలతో కెరీర్ పరంగా దూసుకుపోతున్న మంగ్లీపై ఇలాంటి క్రిమినల్ ఆరోపణలు రావడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయింది. ఈ కేసులో తదుపరి విచారణ జరిపి నిజానిజాలను నిర్ధారిస్తామని పోలీసులు తెలిపారు.




## తెల్లవారుజామునే సైనికపూరి డివిజన్ ఆర్టిజన్ కార్మికుల అరెస్ట్

– తీవ్ర దిగ్భ్రాంతి

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 11 ( వార్త వేదిక సూర్య ) :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో శనివారం ఉదయం ఉద్రిక్తత నెలకొంది. సైనికపూరి డివిజన్‌కు చెందిన ఆర్టిజన్ కార్మికులను లక్ష్మీదేవిపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన బాట పట్టిన ఆర్టిజన్ కార్మికులు, శనివారం భారీ కార్యక్రమానికి పిలుపుని చ్చినట్లు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకే కార్మికుల ఆవాసాలపై దృష్టి సారించిన పోలీసులు, వారిని అదుపులోకి తీసుకున్నారు. ముందస్తు సమాచారం లేకుండా, తెల్లవారుజామునే కార్మికులను అరెస్ట్ చేయడంపై కార్మిక సంఘాల నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును అణచివేస్తున్నారని వారు ఆరోపించారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే ఈ ముందస్తు అరెస్టులు చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు

## పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలి : శాసన మండలి మాజీ చైర్మన్ కె. స్వామి గౌడ్

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 11 ( వార్త వేదిక సూర్య ) :



మహాత్మ జ్యోతి రావ్ పూలే 199వ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్‌లో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన మండలి మాజీ చైర్మన్ కె. స్వామి గౌడ్ పాల్గొని పూలే విగ్రహానికి పూలమాల వేసి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావ్ పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యా విస్తరణకు చేసిన సేవలు అపారమని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాపోలు సత్తయ్య, సరికొండ దుర్గేష్, వినోద్ యాదవ్, శ్రీనివాస్, నాగేష్ తదితరులు పాల్గొని మహాత్మ జ్యోతి రావు పూలేకు ఘన నివాళులు అర్పించారు.

## ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 11 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్‌లో ఎస్ సి, ఎస్ టీ, బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై పూలే విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం కోసం నిరంతరం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. కులవివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కే. హరినాథ్, మహిళా అధ్యక్షురాలు కే. సుజాత, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ డి. మాలతి, మండల మహిళా అధ్యక్షురాలు మాధవి, చంద్రయనగుట్ట సర్కిల్ మహిళా అధ్యక్షురాలు లావణ్య, వైస్ ప్రెసిడెంట్ శిరీష, అరుణ, డి. ప్రసాద్, చేకూరి అనిల్, జై భీమ్ అసోసియేషన్ అధ్యక్షుడు గోల్కొండ రాజు, జనరల్ సెక్రటరీ ఎడ్లకాడి సూర్యం, తలారి చిన్న రమేష్, అమర్ రెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న లేబర్ కార్డ్ పథకం

– అసంఘటిత కార్మికులు తప్పక వినియోగించుకోవాలి

– 18 నుంచి 59 ఏళ్ల వారికి అర్హత...

వివాహం, ప్రసూతి, మరణ సహాయంగా లక్షల్లో ఆర్థిక భరోసా

మైలర్ దేవ్ పల్లి ' ఏప్రిల్ 11 ( వార్త వేదిక సూర్య ) :

రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న లేబర్ కార్డ్ పథకం వారికి ఆర్థిక భద్రతను కల్పించే ముఖ్యమైన సాధనంగా నిలుస్తోంది. వివిధ రకాల కష్టసమయంలో కార్మికులకు ఆర్థికంగా తోడ్పడే ఈ పథకాన్ని అర్హులైన ప్రతి కార్మికుడు తప్పనిసరిగా పొందాలని అధికారులు పిలుపునిస్తున్నారు. ఈ పథకానికి 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల అసంఘటిత రంగ కార్మికులు అర్హులుగా ఉంటారు. భవన నిర్మాణ కార్మికులు, రోజువారీ కూలీలు, చిన్నతరహా పనులు చేసే వారు వంటి అనేక వర్గాల కార్మికులు ఈ కార్డ్ ద్వారా లబ్ధి పొందవచ్చు. లేబర్ కార్డ్ కలిగిన వారికి ప్రభుత్వం పలు సంక్షేమ ప్రయోజనాలను అందిస్తోంది. వివాహ సంద ర్భంలో ₹30,000 వరకు ఆర్థిక సహాయం, గర్భిణీ స్త్రీలకు ప్రసూతి సహాయంగా ₹30,000, సహజ మరణం సంభవిం చినప్పుడు కుటుంబ సభ్యులకు ₹2 లక్షలు, ప్రమాదవశాత్తు మరణం జరిగితే ₹10 లక్షల వరకు భారీ




ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ విధంగా కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా పథకం రూపుదిద్దుకుంది. ఈ ప్రయోజనాలను పొందాలంటే కార్మికులు అవసరమైన పత్రాలు సమర్పించి లేబర్ కార్డ్ నమోదు చేసుకోవాలి. సంబంధిత శాఖ కార్యాలయాలు, మీసేవ కేంద్రాలు లేదా అధికారులను సంప్రదించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. ప్రభుత్వం అందిస్తున్న ఈ కీలక పథకాన్ని అసంఘటిత రంగ కార్మికులు సద్వినియోగం చేసుకుని తమ కుటుంబ భద్రతను బలోపేతం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇంకా లేబర్ కార్డ్ పొందని వారు తక్షణమే నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని కోల్పోకుండా చూడాలని కోరుతున్నారు.

# అయోధ్యనాథ్ మందిరంలో ఆధ్యాత్మిక శోభ

శాస్త్రిపురంలో వైభవంగా శనివారం ప్రత్యేక పూజలు

భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 11 ( వార్త వేదిక సూర్య ) :





భాగ్యనగర్ శాస్త్రిపురంలోని అయోధ్యనాథ్ మందిరంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. శనివారాన్ని పురస్కరించుకుని స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష హారతి, నైవేద్య సమర్పణలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల రామ నామ స్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. అయోధ్యనాథ్ కమిటీ ప్రతినిధులు రామ సంకీర్తనలు చేయగా, భక్తులు సమిష్టిగా హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. భజనలు, భక్తి గీతాలతో ఆలయమంతా ఆధ్యాత్మిక తరంగాలతో మార్మోగింది. ఈ వేడుకలో స్థానిక, యువత పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. "మన దేవాలయాలు, ఆచార వ్యవహారాలు మన అస్థిత్వానికి నిలువుటద్దాలు. మన సంస్కృతిని, హిందూ ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది" అని పేర్కొన్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఆధ్యాత్మికతకు కొంత సమయం కేటాయించడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని వారు సూచించారు. మన గుడిని మనమే సంరక్షించుకుని, భవిష్యత్ తరాలకు మన సంప్రదాయాలను అందించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, యువత, భక్తులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి విషు మహా పడిపూజకు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఆహ్వానం

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 11 ( వార్త వేదిక సూర్య ) :




రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని హైదర్ గూడలో వెలసిన మల్కి దాసు హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో, ఈ నెల 14వ తేదీ (మంగళవారం) నిర్వహించనున్న 27వ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి విషు మహా పడిపూజ కార్యక్రమానికి రావాల్సిందిగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని శ్రీ ప్రణవ భక్త సమాజము సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. శనివారం రోజున శ్రీ ప్రణవ భక్త సమాజము ప్రచార కార్యదర్శి సాబాద విజయ్ కుమార్ మరియు సభ్యులు కాకులారం కృష్ణ ఎంపీని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. హైదర్ గూడ శ్రీ ప్రణవ భక్త సమాజము ఆధ్వర్యంలో ప్రతి ఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ విషు మహా పడిపూజలో పాల్గొని, స్వామి వారి ఆశీస్సులు తీసుకోవాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

# పూలే ఆశయాలు సమాజానికి దిక్సూచి: జిల్లా అధ్యక్షులు కె. గోపాల్ నాయక్

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 11 ( వార్త వేదిక సూర్య ) :

సామాజిక న్యాయం, సమానత్వానికి పునాది వేసిన మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరిం చుకొని రాజేంద్రనగర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. పూలే విగ్రహానికి జిల్లా అధ్యక్షులు కె. గోపాల్ నాయక్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శోషిత వర్గాల అభ్యున్నతి, స్త్రీ విద్య విస్తరణ, సామాజిక సంస్కరణల కోసం పూలే చేసిన పోరాటం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం నేటి సమాజ నిర్మాణానికి దిక్సూచిగా నిలుస్తోందని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి. యాదగిరి, ఉపాధ్యక్షులు సదత్ ఆలీ, ప్రధాన కార్యదర్శి ఎ. మహేశ్వర్, బి. సీతయ్య, వై. శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పద్మశాలిపురం ప్రధానోపాధ్యాయులు దాస రవి, మండల కార్యదర్శులు నందన, గోపాలకృష్ణ, కిరణ్, రాజు, ప్రభాకర్, కృష్ణయ్య, శ్రీధర్, సునీత తదితరులు పాల్గొన్నారు.



# నెక్నంపూర్ పరిధిలో వీధి వ్యాపారులపై అధికారుల జులుం: 'ది సిటిజన్స్ కౌన్సిల్' ఆగ్రహం

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 11 ( వార్త వేదిక సూర్య ) :







తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాల మేరకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మణికొండ, నెక్నంపూర్ డివిజన్లలో శేరిలింగంపల్లి మున్సిపల్ జోనల్ కమిషనర్ హేమంత్, నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణ మోహన్ ఆధ్వర్యంలో సుమారు 20 బృందాలు, 16 జె.సి.బీ వాహనాలతో భారీ ఆపరేషన్ నిర్వహించారు. అయితే, ఈ క్రమంలో అధికారులు వీధి వ్యాపారుల పట్ల కఠినంగా వ్యవహరించడంపై 'ది సిటిజన్స్ కౌన్సిల్' సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంటు చేసిన వీధి వ్యాపారుల పరిరక్షణ చట్టాన్ని, రాష్ట్ర ప్రభుత్వ జీవోలను అధికారులు బేఖాతరు చేస్తున్నారని కౌన్సిల్ సభ్యులు ఆరోపించారు. ఫుట్‌పాత్ ఆక్రమణల పేరుతో సామాన్య ప్రజలకు నిత్యావసరాలు, కూరగాయలు అందకుండా చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. గత ఏడాది వీధి వ్యాపారుల వద్ద 'తాయి బజార్' పేరిట అక్రమ వసూళ్లు చేయవద్దని న్యాయస్థానం ఆదేశించినా, అధికారులు నేడు మరో రూపంలో వారిపై జులుం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. వీధి వ్యాపారుల కోసం ప్రత్యేకంగా వెండింగ్ జోన్‌లు ఏర్పాటు చేయాలని, సమగ్ర మార్కెట్ నిర్మించాలని అనేకమార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోలేదు. ఇప్పుడు ముందస్తు సమాచారం లేకుండా వ్యాపారాలను ధ్వంసం చేయడం దుర్మార్గం అని కౌన్సిల్ సభ్యులు దుయ్యబట్టారు. ముందస్తు నోటీసులు ఇచ్చి ఉంటే తామే స్వచ్ఛందంగా సైన్ బోర్డులను తొలగించుకునే వాళ్లమని, అధికారుల చర్యల వల్ల తీవ్రంగా నష్టపోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

సామాన్య వ్యాపారులపై 'ఉక్కుపాదం' మోపుతున్న అధికారులు.. బడా బాబుల కబ్జాలను ఎందుకు వదిలేస్తున్నారని స్థానికులు నిలదీస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు అపర్ణా జెనాన్ నుండి మర్రిచెట్టు వరకు బుల్కాపూర్ నాలాను కబ్జా చేసి నిర్మించిన కట్టడాలను ఎందుకు తొలగించడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. గత పాలకుల తప్పులను సాకుగా చూపి, ఇప్పుడు ప్రజా సంక్షేమం పేరుతో పేదలను ఇబ్బంది పెట్టడం తగదని ప్రజానీకం డిమాండ్ చేస్తోంది.

# హిందూ సమాజం ఐక్యమవ్వాలి

## : 19న బాబుల్‌రెడ్డినగర్‌లో భారీ 'హిందూ సమ్మేళనం'

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 11 ( వార్త వేదిక సూర్య ) :






హిందూ సమాజాన్ని అజేయమైన శక్తిగా తీర్చిదిద్ది, భారత దేశానికి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా బాబుల్‌రెడ్డినగర్‌లో భారీ 'హిందూ సమ్మేళనం' నిర్వహిస్తున్నట్లు నిర్వహణ సమితి ప్రతినిధులు వెల్లడించారు. శనివారం స్థానిక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ఈ కార్యక్రమంలో కరపత్రం ను విడుదల చేశారు ఇతర వివరాలను వెల్లడించారు. 1925లో స్థాపించబడిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వంద వసంతాల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంటున్న తరుణంలో, వర్తమాన సవాళ్లను ఎదుర్కొనేందుకు హిందూ సమాజం మరింత ఉత్సాహంతో పునరంకితం కావాలని వారు పిలుపునిచ్చారు. "గడప లోపల కులం – గడప దాటితే హిందువులం" అనే భావజాలాన్ని ప్రతి ఇంటికి చేరవేయడమే ఈ సమ్మేళనం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ నెల 19న (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు బాబుల్‌రెడ్డినగర్ బొడ్రాయి వద్ద జరిగే ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా పూజనీయ స్వామీజీ , రాష్ట్ర సేవిక సమితి భాగ్యనగర్ విభాగ్ శారీరక్ ప్రముఖ్ కాసుల మానస గారు, మరియు భాగ్యనగర్ విభాగ్ సహకార్యవాహ వర్కల కృష్ణ విచ్చేసి ప్రసంగించనున్నారు. బాబుల్‌రెడ్డినగర్, మార్కండేయనగర్, రామకృష్ణ హిల్స్ మరియు సాయిబాబా నగర్ కాలనీల సమన్వయంతో ఈ కార్యక్రమం జరగనుంది. స్వధర్మ నిష్ఠ, సమరసత మరియు సేవ భావాన్ని హృదయాల్లో పెంపొందించుకోవడానికి ఈ వేదిక దోహద పడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## సమ సమానత్వ స్వాప్నికుడు పూలే

**బి.అశోక్ కుమార్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి**

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 11 (వార్తా వేదిక సూర్య )



సమాజంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న అణచివేతలకు ఎదురొడ్డి, శూద్రులు, అట్టడుగు వర్గాల, మహిళల, విముక్తి కోసం జీవితాంతం పోరాడిన సమ సమానత్వ స్వాప్నికుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే అని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. అశోక్ కుమార్ కొనియాడారు. శనివారం నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో మహాత్మా జ్యోతిరావు ఫూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాల ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైస్ ప్రెసిడెంట్ పజ్జురి స్వామి గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బారాసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యనే సమానత్వానికి ఆయుధంగా భావించి, అణగారిన వర్గాలకు విద్య హక్కును అందించిన తొలి సంస్కర్తలలో పూలే ప్రథముడు అని వారన్నారు. మహిళల విద్యకు మార్గం సుగమం చేసి, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప దార్శనికుడు అన్నారు. అణచివేతలపై తిరుగుబాటు చేసిన ధైర్యవంతుడు, సమానత్వ సమాజ నిర్మాణానికి పునాది వేయడంతో పాటు విద్య లేకపోతే విముక్తి లేదు అనే ఆయన ఆలోచన నేటికీ ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం అన్నారు. విద్య లేని వాడు వివేకం కోల్పోతాడు,వివేకం లేని వాడు అభివృద్ధికి దూరమవుతాడు అని నాడు పూలే గారు చెప్పిన మాటలు నేటికీ మనందరికీ దిక్సూచి అన్నారు. కులం కన్నా మానవత్వం గొప్పదని, అక్షరం కన్నా గొప్ప ఆయుధం లేదని చాటిన సత్యశోధకుడు మహాత్మ పూలే గారి ఆశయ సాధనే మన లక్ష్యం అన్నారు. పూలే బాటలో నడుస్తూ. విజ్ఞాన సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు దువ్వ గీత, కే ఎన్ కుమార్,పందుల సైదులు,న్యాయవాదులు మాలే వెంకట్ రెడ్డి గిరి లింగయ్య గౌడ్,మంద నగేష్, బోనగిరి రవి, శ్రీనివాస చక్రవర్తి,బర్రె సైదులు,ఆవుల ప్రేమ్ సుందర్, బొమ్మరబోయిన వెంకన్న, సందే యాదయ్య,, సయ్యద్ అఫ్రోజ్, పిట్ట సతీష్,కార్తీక్, ఎంవిరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీవై పార్టీ పిఎసి సభ్యుడు చిలకల శ్రీనివాస్ యాదవ్ ఘాటు హెచ్చరిక





### బీసీల హక్కుల కోసం చివరి వరకు పోరాటం – ప్రాణాలు పోయినా దీక్ష విరమించం

చౌటుప్పల్ ఏప్రిల్ 11 వార్త వేదిక సూర్య

మంగళగిరి––విజయవాడలో బోడె రామచంద్ర యాదవ్ అమరణ నిరాహార దీక్ష ఉద్ధృతం ప్రభుత్వాలకు అల్టిమేటం –– డిమాండ్లు వెంటనే నెరవేర్చాలి లేకపోతే ప్రజా ఆగ్రహం తీవ్రం మంగళగిరి –– విజయవాడలో శనివారం బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు కోడె రామచంద్ర యాదవ్ చేపట్టిన అమరణ నిరాహార దీక్ష బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం శక్తివంతమైన ప్రజా ఉద్యమంగా కొనసాగుతోంది. ఈ "బీసీ ధర్మ దీక్ష"కు దేశవ్యాప్తంగా విస్తృత మద్దతు లభిస్తూ వేలాది మంది సమక్షంలో ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. ఈ దీక్షకు తెలంగాణ రాష్ట్రం నుంచి తెలంగా. బీసీవై పార్టీ పిఎసి సభ్యుడు చిలకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో అదేపు బిక్షపతి, శ్రావణ్, భాస్కర్, కుమారస్వామి తదితర నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీకి చెందిన అనేక మంది నాయకులు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పిఎసి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ దీక్షకు మద్దతు తెలియజేయడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా తెలంగాణ బీసీవై పార్టీ పిఎసి సభ్యుడు చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జరుగుతున్న ఈ దీక్ష సీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో అణగారిన వర్గాల కోసం పోరాడిన జ్యోతిరావు ఫూలే ఆశయాలను సాకారం చేయడానికి ఈ ఉద్యమం కీలకమని తెలిపారు. తెలంగాణ బీసీవై పార్టీ పీఏసీ సభ్యుడు చిలకల శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేస్తూ, బీసీల కోసం ప్రకటించిన 5 ప్రధాన డిమాండ్లు నెరవేర్చే వరకు ఈ అమరణ నిరాహార దీక్షను ఎట్టి పరిస్థితుల్లోనూ విరమించబోమని, అవసరమైతే ప్రాణాలు అర్పించడానికైనా వెనుకాడబోమని బోడె రామచంద్ర యాదవ్ ప్రకటించారని తెలిపారు. బీసీల హక్కులు సాధించే వరకు ఈ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీపీ మండల్ మనవడు సూరజ్ మండల్, జ్యోతిరావు పూలే మనవరాలు కూడా పాల్గొని ఈ దీక్షకు మద్దతు తెలపడం విశేషం. అదేవిధంగా ˆాదవ్ జేఏసీ చైర్మన్ దాసరి అజయ్ కుమార్, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ తదితరులు, అనేక కుల సంఘాల నాయకులు, మేధావులు, రైతులు, యువత భారీగా హాజరై బీసీల ఐక్యతను చాటారు. తెలంగాణ బీసీవై పార్టీ పిఎసి సభ్యుడు చిలకల శ్రీనివాస్ యాదవ్ గారు మాట్లాడుతూ, బీసీలకు తక్షణమే రక్షణ చట్టం తీసుకురావాలని, దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణన నిర్వహించాలని, విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 44% రిజర్వేషన్ అమలు చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు. బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి తగిన నిధులు విడుదల చేయాలని, రాజధానిలో కనీసం 1000 ఎకరాల భూమిని కేటాయించాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆయన ప్రభుత్వాలకు ఘాటైన హెచ్చరిక జారీ చేస్తూ, బీసీల కోసం చేస్తున్న ఈ న్యాయమైన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని కోరారు. లేకపోతే ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహాన్ని ఎవరూ ఆపలేరని, దానికి పూర్తిస్థాయి బాధ్యత ప్రభుత్వాలదేనని స్పష్టం చేశారు. మరింతగా ఆయన తెలిపారు, బీసీల హక్కులు సాధించే వరకు మా నాయకుడు బోడే రామచంద్ర యాదవ్ అమరణ నిరాహార దీక్షను నిరంతరం కొనసాగిస్తారని, ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా ఈ పోరాటాన్ని విజయవంతం చేసే వరకు వెనుకడుగు వేయబోరని అన్నారు. మంగళగిరి –– విజయవాడలో శనివారం జరుగుతున్న ఈ "బీసీ ధర్మ దీక్ష" బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడే చారిత్రాత్మక ఉద్యమంగా నిలుస్తుందని, బడుగు బలహీన వర్గాల హక్కుల సాధనలో ఇది ఒక కీలక మైలురాయిగా మారుతుందని తెలంగాణ బీసీవై పార్టీ పిఎసి సభ్యుడు చిలకల శ్రీనివాస్ యాదవ్ ఘనంగా పేర్కొన్నారు.

## హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

చౌటుప్పల్ ఏప్రిల్ 11 వార్తా వేదిక సూర్య

హిందూ సమ్మేళన సమితి కార్యవర్గ సమావేశం హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు కే వి బి కృష్ణారావు అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్రీయ స్వయంసేక్ సంఘం ప్రచారక్ కృష్ణయ్య జి మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన జరగనున్న చౌటుప్పల ఉప మండల స్థాయి హిందూ సమ్మేళన కార్యక్రమంలో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం కొరకు జాబ్51 మందితో కూడియున్న హిందూ సమ్మేళన సమితిని ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం బ్రో చర్ విడుదల చేయనైనది. కార్యక్రమ వేదిక నిర్వహణ నిర్వహణ అంశాలు చర్చించడమైనది. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి ప్రధాన కార్యదర్శి కొసనం రామిరెడ్డి , కోశాధికారి కర్నాటి శ్రీనివాస్ మరియు 48 మంది కార్యవర్గం పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

దేవరకొండ ఏప్రిల్ 11 ( వార్తా వేదిక సూర్య):-

మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన వాళ్ళు అర్పించిన ఆల్ ఇండియా సైనిక్ దళ్ కొండమల్లేపల్లి మండల కన్వీనర్ మేదరి ప్రసాద్ మాట్లాడుతూ అజ్ఞానపు చీకట్లను చీల్చుకుంటూ వచ్చిన ఉషోదయం ఆయన. అక్షరాన్ని ఆయుధంగా మార్చిన సామాజిక విప్లవకారుడు ఆయన స్త్రీ విద్యకు ప్రాణం పోసి, సావిత్రిని సరస్వతిగా మార్చిన ధీశాలి. కుల వివక్ష కోటలను కూల్చిన సమసమాజ నిర్మాత. సత్యశోధన మతాల కన్నా మానవత్వం మిన్న అని చాటాడు. శ్రీ కులాల కన్నా సమానత్వం గొప్పదని పోరాడాడు. చదువు లేని బతుకు చుక్క నీరు లేని నావని హెచ్చరించాడు సత్యశోధక సమాజంతో అణగారిన వర్గాల గొంతుకయ్యాడు ఆయన అడుగుజాడలే మాకు సన్మార్గం.. నీ ఆశయాలే మాకు స్ఫూర్తి గమ్యం అని ఆ మహానుభావు చేసిన పోరాటమే మనకు స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు దేశవ్యాప్తంగా జరుపుకుంటారు అని ఆయన అన్నారు అందులోని భాగంగా శనివారం రోజున కొండమల్లేపల్లి మండలం లోని దోన్యాల గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండాల యాదయ్య ఇరిగి సహదేవులు వరికుప్పల వెంకన్న అందుగుల జంగయ్య కున్ రెడ్డి శీను దాసరి యాదగిరి దాసరి సత్యనారాయణ ఎడమోని సైదులు దాసరి కృష్ణయ్య గుండాల కొండల్ ఎడమోని యాదగిరి బాతుక రామకృష్ణ బత్తుల సతీష్ గుండాల నరసింహ మేకల మహేష్ గుండాల శీను గుండాల సందీప్ సందే రాములు బోడ యాదయ్య గుండాల మల్లేష్ బోడ నిరంజన్ దాసరి పిట్ల ఆదర్శ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





## రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 11 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరో ముందడుగు పడింది. ఈ సందర్భంగా వివిధ డివిజన్లకు కొత్తగా నియమితులైన మహిలా కాంగ్రెస్ అధ్యక్షులకు అభినందనలు తెలిపారు. ఎ బ్లాక్ మహిలా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులైన వారికి, అలాగే 127 డివిజన్ సిఎంసీ మహిలా కాంగ్రెస్ అధ్యక్షురాలు మరియు 128 డివిజన్ మహిలా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నియామక పత్రాలను రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కస్తూరి నరేందర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల భాగస్వామ్యం పార్టీ అభివృద్ధికి ఎంతో కీలకమని, కొత్తగా నియమితులైన అధ్యక్షులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఇంకా పార్టీ తరఫున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇస్తూ, వారి భవిష్యత్తు కార్యక్రమాల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కొత్తగా నియమితులైన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు

## దివ్యాంగులకు సహాయక పరికరాలు పంపిణి చేసిన కేంద్ర మంత్రి – కిషన్ రెడ్డి

సికింద్రాబాద్, ఏప్రిల్ 11(వార్త వేదిక సూర్య)



సామాజిక అధికారిత శివిర్ కార్యక్రమంలో భాగంగా శనివారం సనత్ నగర్ అసెంబ్లీ లోని దివ్యాంగులకు సహాయాలు మరియు సహాయక పరికరాలు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి సికింద్రాబాద్ ఎంపి కిషన్ రెడ్డి పాల్గొని దివ్యాంగులకు సహాయక పరికరాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం తోనే సంక్షేమ పథకాలు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొంతం దీపిక, కేతనేని సరళ తదితరులున్నారు.

## వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయం : పెండ్యాల సాయి మల్లిక్

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 11 ( వార్త వేదిక సూర్య ) :



మహనీయుడు జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ ప్రభుత్వ కళాశాల సమీపంలోని ఆయన విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పెండ్యాల సాయి మల్లిక్ (ఎస్ఎస్ఎస్ చైర్మన్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు, డబ్ల్యూ డబ్ల్యూఈయూటీ ఉపాధ్యక్షుడు) ముఖ్య అతిథిగా హాజరై పూలే సేవలను స్మరించారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భీమయ్య , శ్రావణ్, బాలు, శ్రీకాంత్, చందు మరియు పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు



# మహాత్మ జ్యోతిబాపూలే 200 వ జయంతి

నల్గొండ టౌన్ ఏప్రిల్ 11 (వార్తవేదిక సూర్య)

నేడు మహాత్మ జ్యోతిబాపూలే 200 వ జయంతిని పురస్కరించుకొని... నల్లగొండ గడియారం సెంటర్లో గల వారి విగ్రహానికి... పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించిన

బిఆర్ఎస్ నేతలు, కార్పొరేటర్లు...

నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మారగోని గణేష్, పెరిక యాదయ్య, బాణావత్ దీప్లా, పెండెం ధనుంజయ, బొజ్జ వెంకన్న, కందుల లక్ష్మయ్య,గంజి రాజేందర్, వజ్జ శ్రీనివాస్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిరావు పూలే బాటలో నేటితరం నడవాలి

నాంపల్లి ఏప్రిల్11(వార్త వేదిక సూర్య)



నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాలు ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించడం జరిగింది . ఈ సందర్భంగా ప్రజా సంఘాలు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ 1829లో ఏప్రిల్ 11న మహారాష్ట్రలో మాలి కులంలో జన్మించిన జ్యోతిరావు పూలే చాలా స్వతంత్రమైన దృష్టి సమగ్రమైన ఆధునికమైన అవగాహన ఉన్న సంఘసంస్కర్త ఆయన అన్నారు ఆయన రచనలు ఒకసారి పాక్షికమైనవి గా భావోద్వేగమై భరతమైనదిగా కఠినమైనవిగా అసమగ్రమైనవిగా కనిపించే మాటలు నిజమే అయితే పూలే ఆచరణ మనిషి. ఆయనలోని సమగ్రమైన వ్యక్తిగతం ఆచరణలో చూపించాడని అన్నారు అన్నగారిన మాలి కులంలో పుట్టడం వలన కుల వ్యవస్థ పూలే అనుభవ రూపంగా చూశాడు 21 ఏళ్ల వయసులో ఎదురైన ఒక అనుభవం పూలే జీవితాన్ని మార్చేసింది పూలే ఒక బ్రాహ్మణ మిత్రుడు పెళ్లికి ఊరేగింపులో పాల్గొన్నారు కులం కారణంగా బ్రాహ్మణులు పులిని ఘోరంగా అవమానించి ఊరేగింపు నుంచి నెట్టివేశారు అవమానం కూలీ నరనరాన కాల్ చేసింది బాధ ని సహాయత కళ్ళ నుంచి అశ్రువులుగా రాలై బ్రాహ్మణులు బ్రాహ్మణుల అహంకారపు మాటలు గుండెని పోట్లు పొడి చేశాయి ఆరోజే హోలీ నిశ్చయించుకుని వచ్చారు ఈ అసమానతల కుల వ్యవస్థ అంతం చేయడానికి క్షుద్ర అతిసూద్ర ప్రజల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేయాలని బ్రాహ్మణ అధిపతి వ్యవస్థ కూల్చివేయాలని ఆనాటి నుంచి పులి జీవితం ధ్యేయంగా మలుచుకున్నాడని వారు అన్నారు భారతదేశపు సామాజిక పోరాట అవకాశాల్లో ఒక సరికొత్త సూర్యుడు ఉదయించాడని వారన్నారు చాలామంది అనుకుంటారు పూలే కేవలం అనగారిన వారి అభ్యున్నత కోసం కృషి చేసి చేసిన సంస్కర్త మాత్రమే కాదు అన్న గారిన వర్గాలకు ఎంత చేశారు వారి విముక్తి కోసం ఎంతగా తపించారు అంతే స్థాయిలో లేదా అంతకంటే ఎక్కువ స్థాయిలో స్త్రీల విముక్తి కోసం వారి అభ్యున్నతి కోసం పాటుపడిన మహానుభావుడు పూలే అని వారు కొనియాడారు భారతదేశాన్ని సర్వోత్తముకంగా అభివృద్ధి చేయడానికి మన ప్రజల సంఖ్యలను ఛేదించడానికి అవిశ్వాసంగా పోరాడిన మహోన్నత విప్లవ శక్తి పూలే అని వారు అన్నారు. పూలే అంతకుల్ని ఉద్యమకారులుగా మలిచిన మహాత్ముడని వారు అన్నారు పూలే కార్యక్రమాన్ని నిర్దేశించే అగ్రకుల వారు ఆయన్ని హత్య చేయాలని పథకం ప్రకారం రామోజీ అలియాస్ రాడ్ డ్యూటీ రాం నాందేవ్ అనే గుండాల్ని పంపారు నిద్రిస్తున్న పూలే హత్య చేయడాన్ని కత్తులు కటాలతో వచ్చిన సందర్భంగా ఎవరక్కడ అని గంభీరమైన గొంతుతో అడగగా భయపడిన హంతకులు బిత్తరపోయి తమ డబ్బులు ఆశపడి నిన్ను చంపడానికి వచ్చామని వారు అనగా ఏ పేద వర్గాల ప్రజల కోసం నేను అహోరాత్రులు శ్రమిస్తున్నాను. వారే నన్ను చంపడానికి రావడం కంటే కావాల్సింది ఏముంది నా చావు మీకు ఉపయోగపడితే నేను సిద్ధమే రండి నన్ను చంపండి అని పూలే ఆనాడు సిద్ధార్థ గౌతమిని ముందు నిలబడిన గురుడైన ఆంగోలి మాలుడి మనస్థితిని అనుభవం అయింది ఆ ఇద్దరు గుండాలకి గజగజ వణుకుతూ కన్నీరు మున్నీరుగా కాళ్ళ మీద పడి ప్రాధేయపడ్డారు చివరకు వారే ఆయన అనుచరులుగా ఉద్యమకారులుగా అంగరక్షనుగా పనిచేసి నాందేవ్ రచనలుగా పుస్తకాలు రాసి పోలే సిద్ధాంతాలు ప్రజలకు ప్రచారం చేశారు గర్భవతులైన వితంతులైన భయపడకండి మనం పోరాడుదాం నేను మీకు ఉన్నాను విదంతుల దీనస్థితిని గమనించి వారికి ఆశ్రయాలు ఏర్పాటు చేసి చదువు నేర్పించి సమాజాన్ని మంచి మార్గంలో నడిపించిన మహానుభావుడు పులి అని వారన్నారు మొట్టమొదటిగా తన భార్యని ఉపాధ్యాయులుగా తీర్చిదిద్ది సమాజానికి స్కూల్లు పెట్టి సత్యశోధన పాఠశాలలు ఏర్పాటుచేసిన మహోన్నత వ్యక్తి పూలే అని మహాత్మా అని పిలవడం గర్వకారణంగా ఉంది అని వారన్నారు మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను నేటి తరం తీసుకుని ముందుకెళ్లాలని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, త్రివేణి సంగమం సొసైటీ చైర్మన్ ఈదే శేఖర్,అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు బుషిపాక నరసింహ, సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, ఉద్యోగస్తులు కోరె అశోక్, గణపతి,అడ్వకేట్ కోరే కిషన్, ఎదుళ్ళ యాదగిరి, కోరే మహేష్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు కోరే లలిత గొల్లపోయిన వెంకటయ్య, ముత్తిరాములు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు

# అర్ధరాత్రి ఆగిఉన్న వాహనాలే లక్ష్యంగా డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసిన నల్లగొండ జిల్లా పోలీస్ ..

**ఆరుగురు నిందితులు అరెస్ట్ వీరిలో ఒకరు మైనర్ ..**

**వీరి వద్ద నుండి 1000 లీటర్ల డీజిల్,రెండు ఐజవీ వాహనాలు,6 మొబైల్ ఫోన్లు, వడ్లపట్టాలు (సుమారు రూ.40 లక్షల విలువ) స్వాధీనం**

**ముఠా సభ్యుల పై గతంలో తెలుగు రాష్ట్రాలలో 20కి పైగా డీజిల్ దొంగతనాల కేసుల్లో నిందితులు ..**

**-- జిల్లా అదనపు ఎస్పీ జి.రమేష్**




నల్గొండ టౌన్ ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా పరిధిలో జాతీయ రహదారులు మరియు ఇతర హైవేలపై రాత్రి సమయంలో ఆగి ఉన్న లారీలు, ట్రక్కులు మరియు ఇతర భారీ వాహనాల నుండి వరుసగా డీజిల్ దొంగతనాలు జరుగుతున్న ఘటనలు ఇటీవల ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈ ఘటనలపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డీజిల్ దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. దానికి అనుగుణంగా నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి ఆధ్వర్యంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి మరియు చిట్యాల సిఐ నాగరాజు పర్యవేక్షణలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, హైవేలు మరియు అనుమానాస్పద ప్రాంతాల్లో గస్తీ పెంచడం జరిగింది. ఈ క్రమంలో తేదీ 10-04-2026 నాడు రాత్రి సమయంలో చిట్యాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో హైవేపై అనుమానాస్పదంగా నిలిపి ఉంచిన ఒక ఐజవీ వాహనాన్ని గమనించారు. అందులోని వాహనాన్ని తనిఖీ చేయగా, వడ్లపట్టాల చాటున డీజిల్ తో నిండిన క్యాన్లు దాచిపెట్టినట్లు గుర్తించారు. మొత్తం సుమారు 400 లీటర్ల డీజిల్ అక్కడ లభించింది. అందులో ఉన్న డ్రైవర్ బాలకృష్ణ మరియు ఇతరులను అదుపులోకి తీసుకొని విచారణ జరపగా హైవేపై ఆగి ఉన్న గుర్తు తెలియని లారీల నుండి డీజిల్ దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. అలాగే, తమ ముఠాకు చెందిన మరికొంత మంది సభ్యులు మరో ఐజవీ వాహనంతో కొంత దూరంలో ఉన్నట్లు సమాచారం ఇచ్చారు. దీనిపై వెంటనే స్పందించి ఆ ప్రాంతంలో గాలింపు చేపట్టి రెండవ ఐజవీ వాహనాన్ని కూడా గుర్తించి, దానిలో మిగతా డీజిల్ మరియు మొత్తం 6 గురు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకోవడం జరిగింది.

నిందితుల వివరాలు

1).ముడావత్ గాంధీ నాయక్, వయస్సు: 36 సంవత్సరాలు.
2).ముడావత్ వెంకటేశ్వర్లు నాయక్, వయస్సు: 45 సంవత్సరాలు.
3).బనావత్ తుల్స్య నాయక్, వయస్సు: 21 సంవత్సరాలు.
4).ముడావత్ బాలకృష్ణ నాయక్, వయస్సు: 32 సంవత్సరాలు.
5).రామవత్ వాగ్య నాయక్, వయస్సు: 45 సంవత్సరాలు.
6). (మైనర్ బాలుడు )

పైన నిందితులందరూ పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు.

నిందితుల నేర విధానం (వీశీంబం రాజూవత్మీుఅంఱ):

నిందితులు ముందుగా హైవేలపై రాత్రి సమయంలో ఆగి ఉన్న లారీలు మరియు ఇతర వాహనాలను లక్ష్యంగా ఎంచుకుంటారు. వాహనాల డ్రైవర్లు నిద్రలో ఉన్న సమయంలో, వాహనంలోని డీజిల్ ట్యాంకులను తెరిచి డీజిల్‌ను దొంగిలిస్తారు. దొంగిలించిన డీజిల్‌ను తమ వాహనాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్యాంకుల్లో నింపుకుంటారు. ఆ తర్వాత ఎవరికి అనుమానం రాకుండా అక్కడి నుండి త్వరగా వెళ్లిపోతారు.

ఈ విధంగా వీరు చెడు వ్యాసనాలకు అలవాటు పడి సులువుగా సంపాదించాలనే ఉద్దేశ్యం తో ఇలాంటి దొంగతనాలకు పాల్పడుతునట్లు, గతంలో కూడా పలు జిల్లాల్లో డీజిల్ దొంగతనాలకు పాల్పడి 20 కేసులకు పైగా నమోదైనట్లు విచారణలో వెల్లడైంది.

ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ హైవేలపై ప్రయాణించే ప్రజలు మరియు వాహనదారులు, అనుమానాస్పద వ్యక్తులు లేదా డీజిల్ దొంగతనాలు గమనించిన వెంటనే ఐఋశ్రీ-100 ద్వారా పోలీసులను సంప్రదించాలని కోరుతున్నారు. చాలా సందర్భాలలో బాధితులు వెంటనే ఫిర్యాదు చేయకపోవడం వల్ల నేరస్తులు తప్పించుకునే అవకాశాలు పెరుగుతున్నాయని పోలీసులు తెలిపారు.

ఈ కేసులోని ముఠా సభ్యులను నల్గొండ డి.ఎస్.పి. కె.శివరాం రెడ్డి గారి పర్యవేక్షంలో పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన, నల్గొండ సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్ లు ఎమ్.జితేంధర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,

చిట్యాల సిఐ నాగరాజు, చిట్యాల ఎస్.ఐ రవి కుమార్,సిసిఎస్ ఎస్ఐలు విజయ్ కుమార్, మధు, సతీష్ వర్మ మరియు సి.సి.ఎస్ హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధన గిరి, పుష్పగిరి, వహీద్ పాషా, శ్రీను, కానిస్టేబుల్స్, అస్రర్ దస్తాగిరి , సాయికుమార్, జూనేద్ , శివరాజు, నరేశ్ మరియు ఇతర సిసిఎస్ సిబ్బందిని జిల్లా ఎప్.పి. ప్రత్యేకంగా అభినందించి రివార్డులను ప్రకటించారు.



# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో సామాజిక పోరాటాలు నిర్వహిద్దాం

## సిఐటియు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 11 (వార్తా వేదిక సూర్య )

సంఘసంస్కర్త సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో భారతదేశంలో సామాజిక న్యాయ సాధన కోసం సిఐటియు కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎండి సలీం అన్నారు. శనివారం సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రామగిరి అడ్డా దగ్గర మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ "చదువు లేకపోతే జ్ఞానం ఉండదు. జ్ఞానం లేకపోతే నైతిక విలువలుండవు. నీతి లేకపోతే అభివృద్ధి ఉండదు. ప్రగతి లేకపోతే సంపద ఉండదు. సామాజిక విప్లవ జ్యోతి జ్యోతిరావ్ పూలే 1827, ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో గోపండ. రావ్ పుర, చిమ్నాబాయి. దంపతుల ఇంట జన్మించారు నాటి కట్టుబాట్లకు తగినట్టుగా పద మూడేళ్లకే ఆయనకు తొమ్మి దేళ్ల సావిత్రీబాయితో వివాహం అయింది. నాడు కులం పేరుతో జరిగిన అవమానం జ్యోతిరావ్ జీవితాన్ని మలుపు తిప్పింది. సంఘసం స్కర్తను, రచయితను చేసింది. కులవివక్షకు వ్యతిరేకంగా... దళితుల హక్కుల కోసం, స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ పోరాడారు అణగారిన వర్గాల అభ్యున్నతికి 'సత్యశోధక్ సమాజ్న నెలకొల్పారు. ఇది కులవివక్షకు ప్రశ్నిస్తూ ఆర్థిక సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించింది. సావిత్రి బాయి కూడా భర్త సహకారంతో సంఘ సంస్కరణ ఉద్యమాలలో దురుగ్గా పాల్గొనేవారు. ఆనాటి సామాజిక అడ్డంకులను అధిగమిస్తూ ఈ జంట దేశంలోనే మొదటిసారి పుణెలో 1818లో బాలికల కోసం పాఠశాలను స్థాపించారు. అక్కడ భోధించడానికి టీచర లేకపోవడంతో సావిత్రికి చదువు నేర్పి ఉపాధ్యాయు రాలిని చేశారు అంతే కాకుండా రైతులు, మహిళలు, కార్మికుల కోసం రాత్రి పాఠశాలలు ప్రారంభించారు. తరతరాల సంప్రదాయాలను



సవాలుచేస్తూ పూలే దంపతులు ఉద్యమాలు చేపట్టడం ఆధిపత్య వర్గాలకు కంట గింపయ్యింది. వారి బెదిగింపులకు ఏ మాత్రం భయపడ లేదు. వెనకడుగు వేయలేదు. వితంతు పునర్వివాహాలను సమర్థించడంతో పాటు, అనాథల కోసం ఆశ్రమాలను స్థాపిం వారు 'గులాంగిరి', 'తృతీయ రత్న' వంటి పులె రచనలు బహుశ ప్రాచుర్యం పొందాయి పక్షవాతం వచ్చి శరీరం ఒక పక్క పని చేయకపోయినా, ఎడమ చేత్తో తన చివరి పుస్తకు 'సార్వజనిక సత్య ధర్మను పట్టుదలతో పూర్తిచేసి 63 ఏళ్లకే తుదిశ్వాస విడిచారు. వారి స్ఫూర్తితో నేడు దేశంలో సామాజిక వివక్ష గురవుతున్న పేదల జీవితాలలో వెలుగు నింపడానికి సిఐటియు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, సహాయ కార్యదర్శి అవుట రవీందర్, మల్లయ్య, అంజయ్య, లింగస్వామి శంబిరెడ్డి యాదమ్మ వెంకటమ్మ శంకర్ నాగయ్య పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి లో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం : సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి

## కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం

దేవరకొండ ఏప్రిల్ 11( వార్త వేదిక సూర్య ):-





కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి పట్టణంలో చలివేంద్రం (మజ్జిగ) ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. కెఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదు రోడ్డులోని పసునూరి రంగారెడ్డి కాంప్లెక్స్ ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణం చౌరస్తా కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు, ప్రయాణికులు, డ్రైవర్లు, వ్యాపారులు వచ్చిపోతుంటారని, రద్దీగా ఉండే కొండమల్లేపల్లి పట్టణంలో వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసి వేల మందికి మజ్జిగ అందించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసే సేవా సంస్థలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా టిఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు మాట్లాడుతూ దాతల సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు ఈ సందర్భంగా సహకరించిన దాతల ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిదాల పద్మా వెంకటయ్య, ఏరుకొండ రాము, కూన బానుచందర్, ఉప్పలపల్లి జితేందర్ యాదవ్, ముచ్చర్ల కర్ణాకర్, ఊరే నరేష్, అందుగుల వెంకటేష్, పి సైదులు, దండు రవికుమార్, బొడ్డుపల్లి మల్లికార్జున్, పొగాకు మల్లేష్ యాదవ్, పిల్లి కృష్ణ యాదవ్, సదానంద్,విప్పలపల్లి నరేష్, సురేందర్ రెడ్డి, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, అలంపల్లి విజయ్, అందుగుల పరమేష్, వష్కుల యాదయ్య,

# ఉపాధి హామీ కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

## కంబాలపల్లి ఆనంద్ డిమాండ్

దేవరకొండ ఏప్రిల్ 11 ( వార్తా వేదిక సూర్య ):-

ఉపాధి హామీ కార్మికుల మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు శనివారం పీఏ పల్లి మండలంలోని మల్లాపురం గ్రామంలో జరిగిన ఉపాధి పనులను పరిశీలించి ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులు పనిచేయటానికి కొత్త చట్టం ద్వారా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు గత చట్టంలో ఉన్న వంటి సౌకర్యాలు తొలగించి పనిచేయటానికి ఐ క్యాప్షన్ వస్తేనే పనికి తీసుకుంటున్నారని లేకుంటే కార్మికులు పెద్ద ఎత్తున పనికి దూరం అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు పని ప్రదేశంలో కనీసం త్రాగునీరు కూడా అందించడం లేదని ఈ కొత్త చట్టం ద్వారా ఉన్న ఉపాధి పనిపోయే ప్రమాదం ఉందని వారు అన్నారు వెంటనే ఈ కొత్త చట్టాన్ని రద్దు చేసేంతవరకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు మూడు నెలలుగా పనిచేస్తున్న కార్మికులకు ఇంతవరకు బిల్లులు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇబ్బందులు గురిచేస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం ద్వారా 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు భరించాలని నిర్ణయం చేయటం సరి అయినది విధానం కాదని ఉపాధి హామీ పెండింగ్లో బిల్లులు రెండుసార్లు ఫోటో తీసే విధానం ఇతర సమస్యల పైన రాబోయే



కాలంలో ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఫీల్ అసిస్టెంట్ అనిత సంగం గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కే సుజాత ఎస్.కె సైదా వలి సిహెచ్ రోహిణి ఎం హేమలత ఏం స్వప్న జి శిరీష ఎన్ మల్లయ్య ఏ కొండల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాల స్ఫూర్తి



## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

### మున్సిపల్ చైర్మన్ డిసిసి అధ్యక్షుడు పున్నం కైలాస్ నేత

### ఎమ్మెల్సీ నెలకం టీ సత్యం

నల్గొండ టౌన్ ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య)

సమానత్వం, సామాజిక న్యాయం నాణ్యమైన వి ద్యకై కృషి చేసిన మ హాత్మ జ్యోతిబాపూలే ఆశయాల స్ఫూ ర్తి భావితరాలకు తీసుకెళ్లాల్సి న బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. జిల్లా వెనుకబడిన త రగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జి ల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన మహాత్మ జ్యో తి బాపూలే "ద్విశతాబ్ది" ఉ త్సవాలకు ఆయన ముఖ్య అతి థిగా హాజరై మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన విద్యా ర్థులు, ఆహుతులను ఉ ద్దేశించి జి ల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడి న వర్గాల వారి అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ప్రత్యేకించి విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్, ప్రీ మె ట్రిక్ స్కాలర్షిప్ లతోపాటు, నాణ్య మైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని వసతి గృహా లలో ఇంకా సౌకర్యాలు అభివృద్ధి చేయాల్సి ఉందని ఆయన చెప్పారు. విద్యాభివృద్ధిలో భాగంగా రా ష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవ ర్గానికి ఒకటి చొప్పున 200 కోట్ల రూపాయల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసి డెన్షి యల్ పాఠశాలలను నిర్మిస్తున్న దని, ఇందులో ఒకేసారి 2,600 పిల్లలు చదువుకోవచ్చని అన్నారు.

అలాగే నియోజకవర్గానికి ఒక తె లంగాణ మోడల్ స్కూల్ ను ఏ ర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్ర తిపాదనలు పం పించినట్లు వెల్లడించారు. ఈ పాఠశాలలో విద్యా ర్థులు ఇం టి వద్ద నుండి బస్సులో తీసుకువెళ్లే సౌకర్యాన్ని కూడా ప్ర భుత్వం ఏర్పాటు చేయనుందని తె లిపారు. వెనుకబడిన తరగతుల వారికి అనేక సంక్షేమ పథకాలను అమలు చే యడం జరుగుతున్నదని, ఓవర్సీస్ విద్యానిధి పథకం కిం ద జిల్లాలో 12 మందికి ఆర్థిక స హాయం అందించడం జరిగిం దని, అలాగే కులాంతర వివాహం చేసు కున్న 21 మంది ల బ్ధిదారులకు ఆ ర్థిక సహకారం అందించడం జరిగిం దని చె ప్పారు .అలాగే వెనుకబడిన తరగతుల సంఘాల ప్రతినిధు లు లేవనెత్తిన సమస్యల పరిష్కారా నికి కృషి చేయడం జ రుగుతుందని, విద్యార్థులు బాగా చదువు కోవాలని, మహా త్మ జ్యోతిబాపూలే ఆశయ సాధనకు కృషి చేయాలని, ప్రశ్నిం చే మనస్తత్వాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఆ రోగ్య వారోత్సవాలను నిర్వహించ డం జరుగుతున్నదని, ఇందులో భాగంగా శనివారం క్లాక్ టవర్ చౌ రస్తానుండి నో డ్రగ్స్ క్యాంపెయిన్ కింద ర్యాలీ నిర్వహించినట్లు కలెక్టర్ వె ల్లడించారు.

నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీ నివాస్ రెడ్డి మాట్లాడుతూ మహా త్మ జ్యోతిబాపూలే సంఘసంస్కర్త మాత్రమే కాదని ,మహిళా చదువు కోసం పోరాటం చేసిన వ్యక్తిఅని సమా జంలో అందరూ సమానమని, సమానంగా ఉండాలని ఆలో చించారని మహిళా విద్యకై కృషి చే సిన మహానీయుడని ,వారి జీవిత చరిత్రను విస్తృతంగా విద్యార్థులకు తెలియ జేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో ప్రతి ఒక్క రు మాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయా ల్సిన అవ సరం ఎంతైనా ఉందని ఆకాంక్షించారు.

జోతిరావ్ పూలే కు సంవత్సరం వయస్సు రాకుండానే తల్లి తనువు చాలించిందని, 7 సంవత్సరాల వయస్సులో పూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించి తరు వా త చదువు మానివేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవారు. అతి తక్కువ కాలం పాఠశాలకు వెళ్ళినప్పటికీ పూలేకి పుస్తక పఠనం పట్ల ఆసక్తి ఎక్కువ. ప్రతిరోజూ నిద్ర కుపక్రమించే ముందు లాంతరు వెలుతురులో చదువుకునే వారు. జోతిరావ్‌కు చదువుపట్ల ఆసక్తిని గమనించిన ఒక ముస్లిం టీచర్, ఇంటి ప్రక్కనే ఉండే ఒక క్రైస్తవ పెద్దమనిషి జోతిరావ్ తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసా గేలా చేశారని గుర్తు చేశారు. ఆయన 1841లో స్కాటిష్ మి షన్ పూణేలో నడుపుతున్న పాఠశాలలో చేర్పించాడు. సదా శివ భిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణునితో పూలే పరిచయం జీవితకాల స్నేహంగా మారిందని వివరించారు.

ఎమ్మెల్సీ నెలకుంటి సత్యం మాట్లా డుతూ సుమారు 200 సంవత్స రాలకు పూర్వం సమాజంలో పా తుకుపోయిన కులవివక్షతకు వ్య తిరేకంగా మహాత్మ జ్యోతిబాపూలే కృషి చేశారని ,కుల వ్యవస్థ నిర్మూ లనకు దేశంలో అనేక ఉ ద్య మాలు జరిగాయని అన్నారు. ఆ రోజుల్లో చదువుకునేందు కు అవకాశం కూ డా లేని వారికి ప్రత్యేకించి మహిళ లకు విద్యను అందించేందుకు జ్యో తిబాపూలే కృషి చేశారని, సమాజ చైతన్యానికి విద్యనే ముఖ్యమని భావించారని అన్నారు.

ఎన్నో ఉ ద్యమాలు జరిగినప్పటికీ దేశంలో ఇంకా కుల వ్య వస్థ కొనసాగుతు న్నదని, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా మ హాత్మ జ్యోతిబాపూలేని ఆద ర్శంగా తీసుకొని ముందుకెళ్లా ల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యాభివృద్ధికి ప్రభు త్వం ప్రస్తుతం కేటా యిస్తున్న బడ్జెట్ సరిపోదని. అధిక ని ధులు కేటాయించాల్సిన అవస రం ఉందని ,అలాగే బిసి రి జర్వేషన్, మహిళల ఉపకోట కోసం పని చేయాల్సిన అవస రం ఉందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమశీలో విశ్రాంత ఐఏఎ స్ చోల్లేటి ప్రభాకర్ ,పున్న కైలాస్ నేత, మార్కెట్ కమిటీ చైర్మన్ జూ కూరి రమేష్, మా రగానినవీన్ గౌ డ్, అడిషనల్ ఎస్పీ రమేష్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ,బీసీ సం ఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రా మరాజు, దుడుకు లక్ష్మీనారాయ ణ, పాలడుగు నాగార్జున, కొండూ రు సత్యనారాయణ, నేలపట్ల స త్యనారాయణ, వెంకన్న గౌడ్, భా ష పాక హరికృష్ణ, చొల్లేటి రమేష్ కేశబో యిన శేఖర్, మిర్యాల యాదగిరి, రాపోలు పరమేష్ చిక్కా ల రాములు, కంది సూర్యనారాయ ణ, కే శివ, కొంపల్లి బిక్ష పతి, ముం తాజ్, కరుణాకర్ గౌడ్, వాసుదేవ వెంకట నరస య్య, పంకజ్ జాదవ్ తదితరులు మాట్లాడారు.

మిర్యాల గూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, స్థానిక సంస్థల ఇంచార్జ్ అద నపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ, స్థానిక త హసిల్దార్ పరశురాం ,ఇతర అధికారులు, ప్రజాప్రతి నిధులు తదితరులు హాజరయ్యారు.



## మహాత్మా జ్యోతి రావు పూలె 199వ జయంతి

దేవరకొండ ఏప్రిల్ 11 ( వార్తా వేదిక సూర్య ):-

శనివారం రోజు స్థానిక దేవరకొండ పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి ని పురస్కరించుకొని దేవరకొండ బస్టాండ్ వద్ద ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పిచారు.ఈ యొక్క సందర్భంలో రాష్ట్ర నాయకులు కంబాలపల్లి వెంకటయ్య మాట్లాడుతూసమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది, మహాత్మా జ్యోతిబా పూలే గారి జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ.. వారికి ఘన నివాళు లు అర్పిస్తున్నాము ఈ యొక్క కార్యక్రమంలోఎర్ర ఆంజనేయులు,దేవరకొండపట్టణ అధ్యక్షులుపొట్ట ప్రభు,జిల్లా కార్యదర్శి కొండ్రపల్లి రమేష్,బీజేపీ మోర్చా అధ్యక్షులు చిత్రం ఉ దయ్, మద్దిమడుగు నవీన్, అంకూరి శివ ముదిగొండ సాయిలు, పట్టణ మాజీ కౌన్సిలర్ లు పొట్ట సుగుణయ్య,మాజీ ఎంపీటీసీ పున్నబోయిన సైదులు.గారు ఈయొక్క కార్యక్రమం లో పాల్గొన్నారు

## ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా మాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి

దేవరకొండ ఏప్రిల్ 11 ( వార్త వేదిక సూర్య ):-



నల్గొండ జిల్లా లో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో దుగ్యాల గ్రామ కమిటీ హాల్లో జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దళితరత్న డా.బుర్రి వెంకన్న ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ యాదవ్ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ లు ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజాలన నిర్వహించి ఆ మహనీయునికి నివాళులర్పించి అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దళితరత్న డాక్టర్ బుర్రి వెంకన్న రాష్ట్ర ఉ పాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ పీడిత వర్గాలను అజ్ఞానపు చీకట్లను చీల్చుకు వచ్చిన ఉష కిరణం ఆయన అక్షరాన్ని ఆయుధంగా మార్చిన సామాజిక విప్లవకారుడు ఆయన శ్రీవిద్య కు ప్రాణం పోసి సావిత్రిబాయి పూలేను సరస్వతిగా మార్చి చదువే ఆయుధంగా బాలికలకు మహిళలకు సమాజానికి విద్యనందించి సమాజానికి స్ఫూర్తిగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తులు అని, కుల వివక్ష అంటరానితనము సతీసహగ మనము బాల్యవివాహాల అసమానతలను ఆచారాలను కూకటివేల పెకిలించి కూల్చివేసిన సామాజిక ఉద్యమ స్ఫూర్తి, సమసమాజ నవ సమాజ నిర్మాణం కోసం జ్యోతిబాపూలే చేసిన త్యాగాలను సామాజిక పోరాటాలను వారి సేవలను గుర్తు చేశారు, పీడిత వర్గాల విద్య కోసం తన ఇల్లును విద్యాలయంగా మార్చిన మహోన్నతమైన గొప్ప సంఘసంస్కర్త ఆయన అని సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే సేవలను కొని ఆడారు, జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే హాస్య సాధనకు సమాజ హితం కోరి సమాజ స్ఫూర్తి కోసం అహర్నిశలు తమ జీవితాలను త్యాగం చేసిన మహోన్నతమైనటువంటి మహనీయులకు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర పక్షాన నివాళు లర్పిస్తూ వారి అడుగుజాడల్లో నడవాలని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమత సైనిక్ టెల్ నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు, వరికుప్పల శ్రీరాములు.ఉప సర్పంచి సలహాదారు గోవర్ధన్ ఎర్ర నాగయ్య ఎర్ర అంజి ఎర్ర రవి ఎర్ర నాగార్జున బోడ యాదయ్య నీరుటి లింగయ్య.ఇద్దయ్య మాదారు బత్తాయి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

దేవరకొండ ఏప్రిల్ 11 ( వార్తా వేదిక సూర్య ):-



నల్గొండ జిల్లా కొండ మల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామ పంచాయతీ డి.యం. కుంట గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పూలే విగ్రహానికి గ్రామస్థులు, యువకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నల్గొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి , ఉపాధ్యక్షుడు యేకుల సురేష్ మాట్లాడుతూ, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా మహిళా విద్య కోసం జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారికి గురువుగా భావించబడే పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలని, సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ గండిమల్ల కాంతయ్య పాల్గొని పూలే జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. యూత్ కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గ సెక్రటరీ యేకుల అంబేద్కర్ మాట్లాడుతూ, మహనీయుల ఆశయ సాధన కోసం యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ పి. ఎ పల్లి మండల అధ్యక్షులు చేపూరి లక్ష్మయ్య మరియు యేకుల యాకోబు, సంపతయ్య, చేపూరి బుచ్చమ్మ, యేకుల అంజూర , కోరే సునీత , యేకుల వెంకటేశ్వర్లు, రాజు, చేపూరి ప్రశాంత్ గౌతం, యేకుల వెంకటయ్య, రమేష్, వెంకటమ్మ మరియు గ్రామ యువత, ప్రజలు పాల్గొని పూలే మరియు అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## దేవరకొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

దేవరకొండ ఏప్రిల్ 11 ( వార్త వేదిక సూర్య ):-

అంబేద్కర్ యువజన సంఘం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి 199వ జయంతిలి లివేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది

ఈసందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు దళితరత్న ఎర్ర ఆంజనేయులు నల్గొండ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ ఈసీ మెంబర్ మాట్లాడుతూలి

మహాత్మా జ్యోతిరావు పూలే (11 04 1827– మహారాష్ట్రకు చెందిన గొప్ప సంఘ సంస్కర్త, కుల వ్యతిరేక పోరాట యోధుడు మరియు విద్యావేత్త. 1848లో పూణెలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించి, భార్య సావిత్రీబాయి పూలేతో కలిసి స్త్రీ, దళిత విద్య కోసం కృషి చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా 1873లో "సత్యశోధక్ సమాజ్"ను స్థాపించి, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడారు అని వారు అన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే జీవిత విశేషాలు:

జననం: 11 ఏప్రిల్ 1827, మహారాష్ట్రలోని సతారా జిల్లా, కట్గన్.

కుటుంబం: తండ్రి గోవిందరావు, తల్లి చిమ్నాబాయి. కుటుంబం పూల వ్యాపారం చేసేది, అందుకే 'పూలే' (మాలి కులం) అని పిలిచేవారు.

భార్య: సావిత్రీబాయి పూలే. ఆమె భారతదేశపు మొదటి మహిళా ఉ పాధ్యాయురాలు.

విద్యా కృషి: 1848లో పూణెలో బాలికల కోసం, అణగారిన వర్గాల కోసం మొదటి పాఠశాలను స్థాపించారు.

సత్యశోధక్ సమాజ్ (1873): సమాజంలోని అణగారిన వర్గాలకు, స్త్రీలకు, దళితులకు, శూద్రులకు హక్కులు, సమానత్వం కల్పించడానికి ఈ సంస్థను స్థాపించి.

ప్రధాన రచనలు: 'గులాంగిరి', 'శేత్కర్యచా అసూద్' (రైతు లివాగ్దానం) వంటి పుస్తకాల ద్వారా లిసామాజిక వివక్షను ఎండగట్టారు.

మహాత్మ బిరుదు: సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి, 1888లో రావు బహదూర్ విఠల్రావు కృష్ణజీ వందేకర్ ఆయనకు 'మహాత్మ' (గొప్ప ఆత్మ) బిరుదును ఇచ్చారు.

మరణం: 28 నవంబర్ 1890, పూణేలో మరణించారు.

జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల విముక్తి కోసం, సమానత్వం కోసం చేసిన కృషి, ఆధునిక భారతదేశ చరిత్రలో మర్చిపోలేనిది యువత ఆయన చేసిన కృషిని ఆయన చూపించిన దారిలో ఆయన ఆశయ సాధన కోసం నడుస్తూ మరి విద్యలో వ్యాపారంలో సామాజిక సేవలో రాజకీయాల్లో రాజ్యాధికార కోసం నిరంతరం పనిచేస్తూ అభివృద్ధి దిశగా నడవాలని వారు పిలుపునిచ్చారు

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, స్ఫూర్తిప్రదాత మహాత్మా జ్యోతి రావు పూలే

దేవరకొండ ఏప్రిల్ 11 ( వార్త వేదిక సూర్య ):-

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జోతిబా పూలే అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా శనివారం డిండి మండలం సింగరాజుపల్లి గ్రామంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళ వర్గాల అభ్యున్నతి కోసం పూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనది అని ఆయన అన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆత్మ గౌరవం, సమ సమాజ పునర్నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని అభివర్ణించారు.ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు అందరం పునరంకితం అవుదాం అని ఆయన అన్నారు.అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధరణకు కృషి, సమ సమాజ పునర్నిర్మాణం కోసం మొట్టమొదట పునాదులు వేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అన్నారు. ప్రతి ఏడాది పూలే జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. దేశంలో సబ్బండ కులాల సామాజిక మార్పు కోసం తన జీవితకాలాన్ని త్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతితో పాటు లింగ వివక్షతను



రూపుమాపేందుకు విశేష కృషి చేశారన్నారు. పూలే ఆశయ సాధన కోసం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల విద్యా ప్రమాణాలను పెంచేందుకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. పూలే ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు, ఎర్రగుంటపల్లి సర్పంచ్ మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్ రావు, గొడుగు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు

# పట్టుదల వీడి ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## నూనె రామస్వామి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు

దేవరకొండ ఏప్రిల్ 11 ( వార్తా వేదిక సూర్య ):-

తేదీ 11.4.2026 శనివారం నాడు విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల నాల్గవ రోజు సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఆర్టిజన్ కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటూ గత ప్రభుత్వాలు ఎన్నికల ముందు కన్వర్షన్ చేస్తామని చేయకుండా వారిని మోసం చేస్తున్నారని వెంటనే వారి సమస్యలు పరిష్కరించి కన్వర్షన్ చేయాలని లేనియెడల మరో పోరాటానికి సిద్ధంగా ఉన్నారని పాలక ప్రభుత్వాలు పట్టుదలకు పోకుండా వారి న్యాయమైన సమస్య పరిష్కరించాలని రాష్ట్రంలో 23 వేల పైగా ఆర్టిజన్ కార్మికులు పనిచేస్తున్నారని పని భారంతో అధికారుల వేధింపులకు గురి అవుతున్నారని పాత స్టాండింగ్ ఆర్డర్స్ ను చూపిస్తూ ఆర్టిజన్స్ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విద్యారతల ఆధారంగా జూనియర్ లైన్మెన్ సబ్ ఇంజనీర్ జూనియర్ అసిస్టెంట్ పదవులు కు కన్వర్షన్ చేయాలని కార్మికులకు



ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ డివిజన్ గౌరవాధ్యక్షులు ఎండి మైనుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి రామావత్ సోమ్లా కళ్ళు చరణ్ రెడ్డి రాజమల్లయ్య రమేష్ రెడ్డి లక్ష్మీపతి యాదయ్య సర్వర్ జాను బాబా అక్తార జబ్బర్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఏప్రిల్ 11 ( వార్త వేదిక సూర్య ):-

డిండి మండలం సింగరాజుపల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు పాల్గొని నూతన వధూవరులను



ఆశీర్వదించారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 11 ( వార్త వేదిక సూర్య ) :** వంగపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు కానుగు దశరథ తల్లి కానుగు సుశీల అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులను డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి శనివారం పరామర్శించారు. అనంతరం రో డ్డు ప్రమాదంలో గాయపడిన రేపాక చిన్న యాదగిరి ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పా ర్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మాజీ సర్పంచులు తోటకూరి బీరయ్య, ఆరే మల్లేష్, గ్రామ ఉప సర్పంచ్ చిన్నం మల్లయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అచ్చిన క్రిష్ణస్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# పలువురు మంత్రుల చేతుల మీదుగా చౌలన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అందుకున్న ప్రసాద్ ముదిరాజ్





**యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :** నిరుపేద కుటుంబం నుండి గవర్నమెంట్ జాబ్ సాధించాలి అని చెప్పి చదివే ఆసక్తి ఉన్న అభ్యర్థులకు వాట్సాప్ మాధ్యమం ద్వారా స్టేట్,సెంట్రల్ పోలీసు నియామకాల గురించి,జాబ్ ఓరియెంటెడ్ పీడీఎఫ్ లు,ఉచితంగా కవాతు శిక్షణ,బుక్స్,ఆన్లైన్ క్లాసెస్ చెపుతూ ఇప్పటివరకు 175 మందికి కేంద్ర బలగాలలో ఉద్యోగాలు వచ్చేలా చేసినందుకు సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ ఫౌండర్,జనరల్ సెక్రటరీ బండారి ప్రసాద్ ముదిరాజ్ సేవలను గుర్తించిన చౌలన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు అవార్డును ఇవ్వడం జరిగింది ఈ అవార్డును రోడ్డు,భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మత్స్య శాఖ,క్రీడలు,యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అరిగే లోకేష్ ముదిరాజ్,ట్రెజరర్ దేమి రాజారెడ్డి పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



**మోత్కూరు, ఏప్రిల్ 11 (వార్తా వేదిక సూర్య ):** మండలంలోని రైతులు పండించిన వరి ధాన్యాన్ని కల్లాలల్లో అరబోసి గత 15 రోజులుగా కొనుగోలు కోసం ఎదురు చూస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయిలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేపట్టాలని సిపిఎంమండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు.శనివారం మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలోని దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆపార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతులు కోతలు పూర్తిచేసుకొని ధాన్యాన్ని కల్లాలల్లో పోసి కొనుగోలు కోసం వేచి చూస్తున్నారని తెలిపారు.. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ప్రారంభం ఆలస్యం చేయడంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.మండలంలో కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులు రైతులను దోపిడీ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 2389 ఉండగా, ప్రైవేట్ వ్యాపారులు రూ.1500 నుంచి 1600 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని అన్నారు.. దీనికి తోడు అదనంగా హమాలీ చార్జీల పేరిట రూ.100 వరకు కోత విధించడంతో రైతులకు కేవలం రూ.1400 నుంచి 1500 మాత్రమే అందుతున్నాయని అన్నారు..రైతులు దోపిడీకి గురికాకుండా ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే గ్రామాలల్లో సహకార సంఘాలు, ఐకేపీ కేంద్రాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించి, మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వెంకటనర్సు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, గ్రామశాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సైదులు, రైతులు ముక్కాముల మత్స్యగిరి, బద్దం లక్ష్మా రెడ్డి, ముక్కాముల శ్రీశైలం, ముక్కాముల రేణుక తదితరులు పాల్గొన్నారు.

# బృందావన్ కాల్వను మరమ్మత్తులను చేయిస్తా

**- మున్సిపల్ చైర్ పర్సన్**



**మోత్కూరు, ఏప్రిల్ 11( వార్త వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపాలిటీ లోని బృందావన్ కాల్వను మురుగునీరు,చెత్త చెదారం తొలగించి ప్రజలకు ఇబ్బందులు కాకుండా చూస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య అన్నారు. శనివారం ఈ బృందావన్ కాల్వ ను మున్సిపల్ కమీషనర్. కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కాల్వ ను శుభ్రపరచుటకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి , ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో బృందావన్ కాల్వను సుందరీకరణ చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనే వెంట మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ కౌన్సిలర్ బీసుశ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

# అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఆరోగ్యం

**▸▸ మహేశ్వరంలో ర్యాలీ నిర్వహించిన మండల వైద్య మెడికల్ ఆఫీసర్**



**మహేశ్వరం ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య కార్యక్రమం లో పాల్గొన్న అధికారులు వివిధ పార్టీల నాయకులు, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య కార్యక్రమములో భాగంగా మహేశ్వరం మండల వైద్యులు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కల్పన. హెచ్ ఈ ఓ నరసింహ స్వామి. నోడల్ ఆఫీసర్ సువర్ణ. ఏఎన్ఎం జీడి లిల్లీ. ఆశా వర్కర్లు శైలజ. చంద్రకళ. లక్ష్మి తదితరులు కలిసి ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్. ఉప్పుగడ్డ తండ గ్రామ సర్పంచ్ రాజు నాయక్. గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్. తుప్పర కుర్దు గ్రామ సర్పంచ్ గొల్లూరి రాజు. మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్. శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. మహేశ్వరం గ్రామ ఉపసర్పంచ్ జోరాల రమేష్. మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. మహేశ్వరం పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికల మహేందర్ ముదిరాజ్. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్. పేయ్యాల దేవేందర్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా.మహేశ్వరం మండల్ కాంగ్రెస్ యూత్ మీడియా కోఆర్డినేటర్ నడికూడా రాకేష్ ముదిరాజ్. మహేశ్వరం కోపరేట్ సొసైటీ మాజీ డైరెక్టర్ కడమోని ప్రభాకర్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్.మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు నాయక్. సేవియా నాయక్. ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్. స్వర్ణ గంటి భూషణ్. పీనమౌని శ్రీకాంత్ ముదిరాజ్ .గంగారం గ్రామపంచాయతీ సభ్యులు రవి నాయక్. కార్మిక సంఘం నాయకులు కటికల శంకర్ ముదిరాజ్. స్వర్ణ గంటి చంద్రయ్య. కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకపోవల్సిన బాధ్యత నేటి యువతపై ఉన్నది కళ్లెం కృష్ణ



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య ) :**మహాత్మ జ్యోతి రావు పూలే జయంతిని పురస్కరించుకొని ఈరోజు యాదగిరిగుట్ట పట్టణంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కళ్లెం కృష్ణ మాట్లాడుతూ సమాజంలో కుల వివక్షత అంటరానితనం వెనుకబడిన బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మహిళలకు విద్య అవకాశాలు కల్పించాలని కోరిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి రాజయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరబోయిన మహేందర్, సిపిఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, మున్సిపల్ కౌన్సిలర్ బబ్బురి శ్రీధర్, బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పాకాల పాటి రాజు, ప్రధాన కార్యదర్శి అనంతుల నరసింహ, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, రైతు సంఘం నాయకులు పేరుబొయిన బంగారి గీత, పని వాళ్ళ సంఘం మండల అధ్యక్షులు గుండు వెంకటేష్ ,శంకర్, ఇస్తారి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సుద్దాల శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ నూతన చైర్మన్ దంతూరి మల్లయ్య గౌడ్ అధికారిక నియామకం

**▸▸ వేద పండితుల అర్చకులు వేప నరసింహమూర్తి శర్మ,సరబోజు వెంకటేశ్వర చారి,గార్ల వేద ఆశీర్వచనం**




**గుండాల, ఏప్రెల్ 11,(వార్తవేదిక సూర్య) :** సుద్దాల గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ కమిటీకి నూతన చైర్మన్‌గా దంతూరి మల్లయ్య గౌడ్ నియామకం గ్రామస్థుల్లో ఆనందాన్ని కలిగించింది. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం ఆయన కృషి చేయాలని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ నియామక కార్యక్రమంలో వేద పండితులు, అర్చకులు వేప నరసింహమూర్తి శర్మ, సరబోజు వెంకటేశ్వర చారి, గార్ల వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. వారు వేద మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వాతావంణంతో నింపుతూ, నూతన చైర్మన్ మరియు కమిటీ సభ్యులు ధర్మపరంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు.దంతూరి మల్లయ్య గౌడ్ మాట్లాడుతూ, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని ప్రాంతంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కమిటీ సభ్యు లందరితో కలిసి సమిష్టిగా పనిచేసి ఆలయ పురోగతికి తోడ్ప డతానని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు, భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన చైర్మన్‌కు డైరెక్టర్లకు అభిన ందనలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధి పట్ల గ్రామస్థుల ఐక్యత స్పష్టంగా కనిపించింది.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**- ఇంచార్జి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు**



**మోత్కూరు ఏప్రిల్ 11 (వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీ లతో ప్రజలకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావొస్తున్న నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని బాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రశిక్షణ సౌత్ జోన్ ఇంచార్జి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు ఆరోపించారు. శనివారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పని మొదలు పెట్టిన గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుటుంబ సభ్యులే కమిషన్లు దండుకుంటున్నాయని అనుకున్నామని నేడు కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేలు,ఎంపీలు 30 శాతం కమిషన్లు దండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్ సభ, అసెంబ్లీ పునర్విభజన విషయంలో న్యాయ నిపుణులతో కేంద్ర ప్రభుత్వం చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ అడ్డుపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో మహిళా బిల్లును ప్రవేశపెట్టనున్నదని ఎందుకు అన్ని పార్టీలు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. రానున్న రోజుల్లో సర్ జనగణన ను బి ఎల్ఓ బి ఎల్ వో లు చేపట్టనున్నారని ప్రజలంతా ఈ జనగణనలో పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో భాజపా జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య,జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, పోచం సోమయ్య ,పట్టణ అధ్యక్షురాలు చాడ మంజులారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు సాధించాలి

**- సర్పంచ్ బుడిగె బాలరాజు గౌడ్**

**- ముత్తిరెడ్డిగూడెంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి**

**- ఘన నివాళులర్పించిన , వివిధ పార్టీల నాయకులు**




**మోటకొండూరు, ఏప్రిల్ 11 (వార్త వేధిక సూర్య):**సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శనివారం మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్, పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుడిగే బాలరాజు గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రముఖులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బాలరాజు గౌడ్ మాట్లాడుతూ పూలే ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, అక్షర జ్ఞానంతోనే సామాజిక మార్పు సాధ్యమని పూలే నిరూపించారని కొనియాడారు. కులమతాలకు అతీతంగా సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు పూలే అని, ఆయన బాటలో నడవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అడేపు శ్రీను మాట్లాడుతూ బహుజనుల విద్యా హక్కు కోసం పూలే చేసిన కృషిని స్మరించుకున్నారు.అలాగే చందేపల్లి లో ఈనెల 13న జరగబోయే అంబేద్కర్ ,బాబు జగజీవన్ రామ్ విగ్రహావిష్కరణ మహోత్సవానికి కూడా అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంచాల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆడెపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి,బీసీ నాయకులు పన్నీరు భరత్, గంధమల్ల పాండు, రాజబొయిన శ్రీకాంత్, మంచాల మత్స్యగిరి, మంచాల సత్యనారాయణ, ఆడెపు సోములు, చిట్టిగల్ల ఉప్పలయ్య, నీల పెద్ది రాజు, పంతుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

**▸▸ సామాజిక న్యాయం విద్యకు మార్గదర్శి మహత్మ జ్యోతిరావు పూలే**

**▸▸ స్త్రీ ఔనత్యాన్ని గౌరవించిన వ్యక్తి పూలే, టిఎంపిఎస్ రాష్ట్ర కార్యదర్శి గద్దగుట్టి మహేందర్**

**మహేశ్వరం ఏప్రిల్ 11 (వార్త వేదికసూర్య):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మండల కేంద్రంలో టీఎంపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ... భారతదేశంలో సామాజిక మార్పు దిశగా మహోన్నత పోరాటానికి నాంది పలికిన మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్నారు. సమాజంలో ఉన్న అసమానతలు, అణచివేతలపై గళమెత్తి, సమాన హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడిగా పూలే చిరస్మరణీయులు.

పూలే విద్యనే సమాజ అభివృద్ధికి మూలమని నమ్మి, వెనుకబడిన వర్గాలు, మహిళలకు విద్య అందించేందుకు విప్లవాత్మక చర్యలు చేపట్టారు. 1848లో పుణేలో తన సహచరి సావిత్రిబాయి పూలేతో కలిసి దేశంలోనే తొలి బాలికల పాఠశాలను స్థాపించడం ద్వారా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. ఆ కాలంలో మహిళా విద్యపై ఉన్న అడ్డంకులను ధైర్యంగా ఎదుర్కొంటూ, సమాజంలో కొత్త దారిని చూపించారు.అంతేకాకుండా, కుల వివక్షను నిర్మూలించేందుకు "సత్యశోధక సమాజ్"ను స్థాపించి, సమానత్వం, న్యాయం కోసం పోరాడారు. రైతుల సమస్యలు, దళితుల హక్కులు వంటి అనేక అంశాలపై తన ఆలోచనలు, రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారు.నేటి సమాజంలో కూడా పూలే ఆలోచనలు అత్యంత ప్రాసంగికంగా నిలుస్తున్నాయి. సమాన హక్కులు, విద్యా ప్రాధాన్యత, మానవ విలువలు వంటి అంశాలను ఆచరణలో పెట్టడం ద్వారా మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. యువత పూలే ఆశయాలను అనుసరించి ముందుకు సాగితే సమాజం మరింత సమానత్వంతో అభివృద్ధి చెందుతుంది.

మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ, సమానత్వ సమాజ నిర్మాణానికి కట్టుబడదాం. అంటూ టీఎంపిఎస్ రాష్ట్ర కార్యదర్శి గద్దగూటీ మహేందర్, తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 316
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
ఆదివారం,
ఏప్రిల్ 12, 2026

## ఘనంగా విప్లవ సూర్యుడు జ్యోతిరావు పూలే జయంతి

▶▶ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు సాధించాలి

▶▶ కాకి ఈశ్వర్ ముదిరాజ్



**మహేశ్వరం ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే గారి 200 వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించరు,ఈ కార్యక్రమంలో కాకి ఈశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న, పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అతను, అతని భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే, ఆశయాలు సాధన ప్రతి ఒక్క రు కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్. మహేశ్వరం పట్టణ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్. తుప్పర కుర్దు గ్రామ సర్పంచ్ గొల్లూరు రాజు. గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్. శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రోళ్ల రాములు ముదిరాజ్.స్వర్ణగంటి సుభాష్. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్. పేయ్యల దేవేందర్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా స్పెషల్ మీడియా కన్వీనర్ రాకేష్ ముదిరాజ్. గ్రామ యూత్ అధ్యక్షులు ఆకాష్ .మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు నాయక్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గదగుటి జంగయ్య ముదిరాజ్. ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్. గోల్కొండ సర్వయ్య. గదగుటి మహేందర్ ముదిరాజ్, రాకేష్ ముదిరాజ్. మునావత్ రవి నాయక్. బిచ్చ నాయక్. సేవియా నాయక్. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకం

- ఎమ్మెల్యే మందుల సామేల్



**మోత్కూరు, ఏప్రిల్ 11(వార్తా వేదిక సూర్య ):** మహిళ విద్యాభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి నేటి యువతరానికి ఆదర్శప్రాయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.శనివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సామేల్, పాల్గొని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలేను గొప్ప సంఘ సంస్కర్తగా అభివర్ణించారు. 1888 సంవత్సరంలో, ఆయన సామాజిక సేవలను గుర్తించి ప్రజలు, ఆయనను మహాత్మ బిరుదు వచ్చిందని అప్పటినుండి మహాత్మా జ్యోతిరావు పూలే సంబోధించేవారని తెలిపారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళా విద్యాభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. సమాన హక్కులు, విద్యావ్యాప్తి కోసం కృషి చేయడం ద్వారా సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పూలే ఆలోచనలు నేటి యువతరానికి నిరంతరం మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గద్దం స్వప్న సోమ నర్సయ్య,, మున్సిపల్ కమీషనర్ కే. సతీష్ కుమార్, కౌన్సిలర్లు కురిమిళ్ల ప్రమీల, సుల్తాన్ స్వామి, మొగుళ్ల అనురాధ, పన్నాల శ్రీవిద్య, బీసు శ్రీకాంత్, నల్ల మధు,కారుపోతుల వెంకన్న, బీసీ సంఘం నాయకులు అవిశెట్టి ఆవిలిమల్లు, గద్దం నర్సింహ్మా, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బయ్యని రాజు, పాశికంటి లక్ష్మీనారాయణ, గుండగోని రామచంద్రుగౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ లక్ష్మీ నర్సింం హ్మా. రెడ్డి పైళ్ళ సోమిరెడ్డి, పోచం జగన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి మహ్మద్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు

▶▶ ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య

▶▶ కాటేపల్లిలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మోటకొండూరు, ఏప్రిల్ 11 (వార్తా వేదిక సూర్య):** రైతు సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తున్న ప్రభుత్వం.. అన్నదాతలు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని కాటేపల్లి గ్రామంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన మండల అధికారులు మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని, తూకం విషయంలో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. తమ నియోజకవర్గ రైతులకు కష్టాలు లేకుండా చేస్తున్న ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్ మరియు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో ఇందిరా,సబ్ రిజిస్టర్ తాసిల్దార్ రాజేంద్రప్రసాద్, ఏవో మాధవి లత, డి సి ఎస్ ఓ రోజా రాణి,మాజీ డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ,సర్పంచ్ లు జయమ్మ మదార్ గౌడ్, భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, బుడిగా బాలరాజు గౌడ్,ప్రదీప్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్,డి టి సి ఎస్ నర్సింగరావు, ఏ పీ ఎం ఆనంద్, సీ సీ లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు ఎమ్మే కీర్తన,పచ్చిమట్ల లతశ్రీ, పచ్చిమట్ల కవిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిమట్ల మాధవి, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంబాలాలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**గుండాల,ఏప్రిల్ 11 (వార్తా వేదిక సూర్య):** శనివారం : గుండల మండల కేంద్రంలో అంబాలా గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఘనంగా ప్రారంభించిన ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, డీసీసీ అధ్యక్షులు గౌరవ శ్రీ బీర్ల ఐలయ్య రైతులకు పెద్ద ఊరటనిచ్చారు. పంట కోత సీజన్‌లో రైతులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. రైతులు తమ పంటను సరైన ధరకు విక్రయించుకునే అవకాశం కల్పించడమే కాకుండా, మధ్యవర్తుల ఇబ్బందులు లేకుండా నేరుగా ప్రభుత్వానికి అమ్ముకునే సౌకర్యం కల్పించడం ఈ కేంద్రాల ముఖ్య ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విమల వెంకటేశ్వర్లు, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి, ఆలేరు బ్లాక్ అధ్యక్షులు ఈరసారసరపు యాదగిరి, ప్యాక్స్ చైర్మన్ లిగాలా బిక్షం ఏఈవో నాగయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, రైతుల కష్టం వృథా కాకుండా చూడటానికి ఈ తరహా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అలాగే పలు గ్రామాల సర్పంచులు, నాయకులు, రైతులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటకు తగిన మద్దతు ధర లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ప్రాంతీయంగా రైతులకు మద్దతు కల్పించే దిశగా ఒక కీలక అడుగుగా నిలిచిందని రైతులు సంతోషవ్యక్తం చేశారు.



## అంబేద్కర్ ఆశయ సాధనే ఆయనకు ఘనమైన నివాళి

▶▶ పెరుగు గౌతమ్ మూధనమ్మకాల





**సిర్పూర్ కాగజ్ నగర్ /వార్త వేదిక సూర్య:** అందరికీ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అని గుర్తుంచుకోవలసిన ముఖ్యవిషయాలు కొన్ని నేను చెప్పాలనుకుంటున్నాను . ఈ రోజు మనం ఒక వ్యక్తిని గుర్తు చేసుకోవడానికి కాదు మన జీవితం ఎందుకు ఇలా ఉందో గుర్తు చేసుకోవడానికి గల కారణం ఎవరుమన గౌరవం,మన హక్కులు మన స్వేచ్ఛ ఇవి మనకు సహజంగా రాలేదు ఇవి ఎవరో ఒకరి కన్నీళ్ల ఫలితం ఆ కన్నీళ్లకు పేరు ఆ పోరాటానికి రూపంమన డా బాబా సాహెబ్అంబేద్కర్ ఒక చిన్న బాలుడు స్కూల్‌కి వెళ్లాలంటే కూడా భయంఎందుకంటే అతనికి కూర్చోడానికి కూడా చోటు లేదు నీళ్లు తాగాలంటే కూడా నువ్వు తాకకూడదు అని చెప్పిన సమాజం ఒక చిన్న పిల్లవాడి మనసు ఒతగాపగిలిపోయిందో ఊహించగలమా మనలో ఎవరికైనా ఒకసారి అలా జరిగితే మనము బతకాలని అనిపిస్తుందాకానీ ఆ బాలుడు బలహీనుడు కాదు అతను కన్నీళ్లు పెట్టుకున్నాడు,కానీ ఆ కన్నీళ్లను దాచుకున్నాడు అతను బాధపడ్డాడు కానీ ఆ బాధను శక్తిగా మార్చుకున్నాడు అతను ఒక నిర్ణయం తీసుకున్నాడు నేను చదువుకుంటాను నేను ఎదుగుతాను నా లాంటి వాళ్లు ఇకపై బాధపడకూడదు అందుకే ఆయన ప్రపంచం నలుమూలలా వెళ్లి చదివాడు ఎంత కష్టం వచ్చినా ఆగలేదు ఎందుకంటే అతని లక్ష్యం అతని జీవితంకన్నా పెద్దది అతను తనకోసం కాదు,మన కోసం బ్రతికాడు మన గౌరవం కోసం పోరాడాడు మన హక్కుల కోసం తన జీవితం అర్పించాడు ఈ రోజు మనం తలెత్తి మాట్లాడగలు గుతున్నామంటే మనకు ఓటు హక్కు ఉందంటే మనకు సమానత్వం ఉందంటే అది ఎవరి వల్ల మన అంబేద్కర్ వల్లే కానీ ఒకసారి మన మనసులో అడుగుదాం ఆయన కలల భారతదేశం ఇదేనా ఇంకా ఎక్కడో ఒకచోటఅన్యాయం జరుగుతూనే ఉంది ఇంకా ఎవరైనా తలదించుకుని జీవిస్తున్నారు ఇంకా ఎవరో ఒకరు నువ్వు తక్కువ వాడివి అని వినాల్సి వస్తోంది,అప్పుడు అంబేద్కర్ ఈ రోజు ఉంటే ఆయన మనల్ని చూసి సంతోషపడతారా లేదా మళ్లీ బాధపడతారా మనము ఆయన ఫోటోలకు పూలు పెడుతున్నాం విగ్రహాలకు ముస్తాబు గా చేస్తున్నాం కానీ ఆయన ఆలోచనలను మన జీవితాల్లో పెట్టుకున్నామాఆయన చెప్పిన మాట గుర్తుంచుకుందా ఒబోదించు సమీకరించు పోరాడు

చదువు మనకు ఉన్న గొప్ప ఆయుధం ఇది ఒక స్లోగన్ కాదు ఇది ఒక జీవన విధానం మనము చదువుకో వాలి మనము అన్యాయానికి ఎదురు నిలబ డాలి మనము ఒకటిగా ఉండాలిఆయన కన్నీళ్లు ఆయన బాధలు ఆయన త్యాగం ఇవి వృథా కాకూడదు మనలో ప్రతి ఒక్కరూ ఒక అంబేద్కర్ కావాలి మనలో ప్రతి ఒక్కరూ ఒక మార్పు తీసుకురావాలి ఈ రోజుమనం ఒక ప్రమాణం చేద్దాం మనము చదువు కుందాం మనము ఎదుగుదాం మన మానవ సమా జానికి ప్రతి ఒక సహాయ సహకారం చేద్దాం ఇదేకదా అ యొక్క మహనీయులు కోరుకున్నా సమ సమాజంఇదే కదా అదే నిజమైన నివాళీ విగ్రహా లకు పూలు పెట్టడం కాదు ఆయన ఆలోచనలను మన జీవితాల్లో నాటడం నిజమైన గౌరవం,మీకు అందరికీ తెలుసా అంబేద్కర్ వివాహం గురించి మీకు తెలుసా అంబేద్కర్ పెళ్లి ఒక చేపల మార్కెట్లో అయ్యిందని పొద్దున పూట చేపల మార్కె ట్ నిర్వహించారు మరియు రాత్రి సమయంలో అంబేద్కర్ పెళ్లి అందులోను వర్షాకాలం ఆ వర్షంలో ఆ యొక్క చేపల వాసన,మనకు మామూలుగానే చేపల వాసన చాలా ఘాటుగా వస్తుంది అలాంటిది వర్షం పడింది ఊహించవచ్చు ఎలా వస్తుందో వాసన తప్పకుండా ఈరోజు అంబేద్కర్ గురించి తెలుసుకునే ప్రయత్నం చేయండి ఆ తల్లి రమాబాయి చేసిన త్యాగాలను కూడా తెలుసుకోవడానికి ప్రయత్నం చేయండి బాబాసాహెబ్ అంబేద్కర్ చివరిగా ఓ మాట అంటాడు ఏమని అంటే నేను ఎవరికైనా అన్యాయం చేశాను అంటే అది నా రమ కి మత్రమే ముద్దుగా అంబేద్కర్ తన భార్యను రామ అని పిలిచేవారు ఆయన పిల్లల్ని సైతం మన కోసం చంపుకున్నాను ఇప్పుడు కనక అంబేద్కర్ తిరిగి వచ్చి చూస్తే ఛి ఈ సమాజం కోసమా నేను నా పిల్లల్ని చంపుకుంది అని ఆశ్చర్యపోతాడు కావచ్చు అలాంటి అన్యాయాలకు దారి తీస్తున్నారు ఈ యొక్క దళిత నాయకులు నేను రాజ్యాన్ని ఇలా ఎలాలో ఎలా ఉండాలో అని గొప్పగా రాశాను రాజ్యాంగాన్ని కానీ ఈ యొక్క నాయకులు ఆ యొక్క రాజ్యాంగాన్ని అడ్డుపెట్టుకొని చాలా రకాల మోసాలకు పాలు పడుతున్నారు ఆ యొక్క రాజ్యాంగాన్ని చదివిన వాళ్లు గొప్ప మేధావులు అయ్యి ఉన్నారు కానీ ఈ యొక్క దళితులు మాత్రం రాజ్యాంగాన్ని చదవలేక వాళ్ళ హక్కుల గురించి తెలుసుకోలేక అక్కడే ఉండిపోతున్నారు ఇది బాబా సాహెబ్ తప్పకుండా మళ్లీ బ్రతికి వస్తే ఆలోచించాల్సిన విషయమే తన పిల్లలు కూడా తినడానికి తిండి లేక మరణించారు జైల్లో జీవితం గడపని గొప్ప సాంఘిక సంస్కర్త ఎవరైనా ఉన్నారు అంటే అతను ఒక్క బాబాసాహెబ్ మాత్రమే అతను చేసిన పోరాటాలు అతని ఆశయాలు మనమందరం ముందుకు తీసువెళ్లాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉంది.

## జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- బిఆర్ఎం.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్



**మోత్కూరు, ఏప్రిల్ 11 (వార్త వేదిక సూర్య ):** బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గద్దం నర్సింహ్మా పిలుపునిచ్చారు. శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా మోత్కూరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణిజానికి వ్యతిరేకంగా సమ సమాజం కోసం బహుజనులు అభివృద్ధి చెందాలనే ఓ ప్రణాళిక లక్ష్యంతో ముందడుగు వేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, స్థానికులు బయ్యని రాజు తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**